మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త



## 30న విద్యా సంస్థలకు, కార్యాలయాలకు, పరిశ్రమలకు వేతనంతో కూడిన సెలవు

**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షిషా**

**మెదక్ అర్బన్, నవంబర్ 19 ప్రభాతవార్త:** సాధారణ ఎన్నికలు 2023 రాష్ట్ర ఎన్నికల్లో భాగంగా ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలింగ్ నిర్వహించనున్న ముందు రోజు అనగా ఈ నెల 29న పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసిన జిల్లాలోని ప్రభుత్వ విద్యా సంస్థలకు, కార్యాలయాలకు, ఎన్నికల రోజైన 30వ తేదీన అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలకు, కార్యాలయాలకు పరిశ్రమలకు వేతనంతో కూడిన కార్మిక సెలవును, ప్రకటించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షిషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే ఓట్ల లెక్కింపు కేంద్రమైన మెదక్ జిల్లా హవేళిఘనపూర్ మండలంలో గల వైపీఆర్ కళాశాలకు ఓట్ల కౌటింగ్‌కు ఒక రోజు ముందు అనగా డిసెంబర్ 2న, ఓట్ల లెక్కింపు రోజైన డిసెంబర్ 3న వేతనంతో కూడిన సెలవు ప్రకటిస్తున్న జిల్లా కలెక్టర్ రాజర్షిషా తెలిపారు.

## 22 నుంచి ఎస్‌జిఎఫ్ రాష్ట్రస్థాయి క్రీడాకారుల ఎంపిక

**సిద్దిపేట రూరల్, నవంబర్ 19, ప్రభాతవార్త:**

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఏల్లంకి కళాశాల మైదానంలో ఈనెల 22 నుంచి 24 వరకు అండర్-14, అండర్-17 బాల బాలికల ఎస్‌జిఎఫ్ ఎంపిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎస్‌జిఎఫ్ కార్యదర్శి పన్యాల రామేశ్వర్‌రెడ్డి ఆదివారం తెలిపారు. 22న అథ్లెటిక్స్ అండర్-14, 17 ఏళ్లంకి కాలేజీ మైదానంలో ఎంపిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. 23న టెన్నికాయిట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. 24న సైక్లింగ్ అక్కన్నపేట మండల కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆయా క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులు ఉదయం 9 గంటలకు ఒరిజనల్ బోనోఫైడ్‌తో హాజరు కావాలన్నారు. ఎంపికలు ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయిలో నిర్వహించి ఎంపికైన క్రీడాకారులను రాష్ట్రస్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందన్నారు. పూర్తి వివరాలకు కాటం శ్రీనివాస్ పీడీ 9440036878, క్యాతం రాజ్‌కుమార్ పిఈటి 9393381627 సంప్రదించాలన్నారు.



మాట్లాడుతున్న జిల్లా వ్యయ పరిశీలకుడు సంజయ్‌కుమార్ ఐఆర్ఎస్

## ప్రలోభాలకు గురిచేస్తే ఫిర్యాదు చేయండి

**జిల్లా వ్యయ పరిశీలకుడు సంజయ్‌కుమార్, ఐఆర్ఎస్**

**హవేళిఘనపుర్, నవంబర్ 19, ప్రభాతవార్త:** సాధారణ ఎన్నికల్లో భాగంగా హవేళిఘనపూర్ మండలం పోచంరాల్ వద్ద ఉన్న పోలీస్ చెక్ పోస్టను ఆదివారం జిల్లా వ్యయ పరిశీలకుడు సంజయ్‌కుమార్ ఐఆర్ ఎస్ పరిశీలించారు. సాయుధ దళాలకు తనిఖీ బృందాలకు పలు సూచనలు చేశారు. చెక్‌పోస్ట్ వద్ద గల సీసీ కెమెరాలు, 24 గంటలు పని చేయాలని, ప్రతి వాహనాన్ని తనిఖీచేయాలని ఆదేశించారు. అనంతరం ఔరంగబాద్‌తండా, కొచ్చేర్వుతండా, లింగాపూర్‌తండా, పాటిగడ్డ తండాలో ఆయన పర్యటించారు. గ్రామ ప్రజలతో మాట్లాడుతూ ఓటు హక్కును వినియోగించుకోవాలని, యువకులు నూతన ఉత్సాహంతో ఓటు వేయాలన్నారు. జిల్లాలో బిఎల్‌ఓలు ఓటరు సమాచార స్లిప్పులు పంపిణీ చేస్తున్నారని, ఓటరు సమాచార స్లిప్‌తో పాటు ఓటరు గైడ్, సీ విజిల్ కరపత్రాన్ని అందిస్తున్నారని, ప్రజలందరు ఎన్నికల నియామవళిని తెలుసు కోవాలన్నారు. సి విజిల్ ఆప్, టో ఫ్రీ నంబర్ 1950 ముఖ్య ఉద్దేశాన్ని ప్రజలకు వివరించారు. ఎన్నికల్లో ప్రలోభాలకు గురిచేస్తే సి విజిల్ ఆప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చుని, ఫిర్యాదు దారుల వివరాలు గొప్యంగా ఉంచబడుతాయని తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ అధికారులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల రణక్షేత్రంలో హుస్నాబాద్‌లో ముఖాముఖి ....!

**బిఆర్ఎస్‌కు ప్రజలు మళ్లీ పట్టం కట్టేనా ?**

**హుస్నాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త :**



హుస్నాబాద్ ప్రచారం చేస్తున్న శాసనసభ్యులు సతీష్‌కుమార్

తెలంగాణ సార్వత్రిక ఎన్నికల రణక్షేత్రంలో హుస్నాబాద్ నియోజకవర్గంలో ఇటు అధికార బిఆర్ఎస్ అభ్యర్థి వొడితెల సతీష్‌కుమార్ అటు కాంగ్రెస్ అభ్యర్థి, పార్లమెంట్ మాజీ సభ్యులు పొన్నం ప్రభాకర్‌గౌడ్ ప్రచారంలో దూసుకుపోతున్నట్లు, ఇక్కడ ముఖాముఖి పోరుగానే విశ్లేషకులు భావిస్తున్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్‌కు మళ్లీ అవకాశం కల్పిస్తారా లేక కాంగ్రెస్ అభ్యర్థి ప్రభాకర్‌గౌడ్‌కు అవకాశం కల్పిస్తారా అనేది బాక్కులో ఓట్లుపడ్డాన తర్వాతగానీ తెలియదు. ప్రచారంలో ఇప్పటివరకు అధికార పార్టీ బిఆర్ఎస్‌తోపాటు కాంగ్రెస్‌పార్టీ దూసుకుపోతున్నా అవి ఓటువరకు ఈ ప్రచారం వారిని నిలుపుతుందా లేదా కాలం తేల్చాల్సిందే. ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల క్షేత్రంలో తలపెట్టిన ఆరు గ్యారెంటీల పథకాలను ప్రజల్లోకి తీసుకెళుతూ ప్రచారం చేస్తున్నప్పటికీ వాటిని ప్రజలు ఎంత మేరకు ఆదరిస్తారనేది ఓటు పడేవరకు తెలియని అయోమయ పరిస్థితి నెలకొంది. ఈ పరిణామాలు కొంతమేర బిఆర్ఎస్‌అభ్యర్థి సతీష్‌కుమార్‌ను కలవరపెడుతున్నా ఆయన మాత్రం గెలుపు తమ పక్షమే అనే ధీమాగానే ప్రచారాన్ని సాగిస్తున్నారు. ఎన్నికల సమయానికంటే ముందు సతీష్‌కుమార్ స్థానికేతరుడనే బలంగా విపక్షాలు ప్రచారం చేసినప్పటికీ ప్రస్తుతం సతీష్‌కుమార్ హుస్నాబాద్ పట్టణంలోనే ఒక సొంత నిర్మాణాన్ని చేపట్టి తాను ఇక్కడవాడినేనని చెప్పుకుంటున్నారు. ఈ పరిస్థితిలో ఒక అద్దె భవనంలో దిగిన కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం భ్రాకర్‌గౌడ్‌ను ప్రజలు స్థానికేతరుడిగానే పరిగణిస్తూ అతను ఒకవేళ విజయం సాధించి కరీంనగర్‌కు వెళితే తమ సమస్యల పరిష్కారం కోసం అక్కడికి వెళ్లి నివేదించుకోవాలా అనే మీమాంసలో కొట్టుమిట్టాడుతున్నారు. ఇదిలాఉంటే బిజెపి పక్షాన కరీంనగర్‌కుచెందిన మాజీ ఎమ్మెల్యే బొమ్మ వెంకటేశ్వర్లు తనయుడు శ్రీరాం చక్రవర్తి సైతం స్థానికేతరుడే కావడంతో ఓటర్లు ఎటూ తేల్చుకోలేక పోతున్నారు. ఈ నేపథ్యంలో హుస్నాబాద్ సీటులో బిజెపికి గడ్డుకాలం అని చెప్పకతప్పదు. అసలు డిపాజిట్ దక్కే అవకాశాలు సైతం తక్కువనే ఓటర్లు అనుకుంటున్నారు. ఈ పరిస్థితిలో హుస్నాబాద్ శాసనసభకు పోటీచేస్తున్న వొడితెల సతీష్‌కుమార్‌కు మెరుగైన ఫలితాలురావచ్చని ప్రజలు భావిస్తున్నారు. ఇదిలా ఉండగా సొంత పార్టీ నేతల వ్యవహారం కొంత సతీష్‌కుమార్‌ను ఇరకాటంలో పెడుతోంది. ప్రధానంగా ద్వితీయ శ్రేణి నాయకులు కొందరు పార్టీక్యాడర్ సమస్యలను ఆయనకు విన్పించుకునే అవకాశం ఇవ్వకుండా చేసారని ఆరోపణలు ఉన్నాయి. దీనిపై సతీష్‌కుమార్ ఈ పరిస్థితిని మార్చుకునేందుకు ప్రజలను నేరుగా కలిసి సమస్యలను ఆలకించాల్సిన అవసరం ఉంటుందని ప్రజలు అనుకుంటున్నారు. ఏదేమైనా హుస్నాబాద్ అసెంబ్లీ పోరుమాత్రం రసవత్తరంగా సాగుతూ అభ్యర్థులను నువ్వా నేనా అనే రీతిన ఊరిస్తున్నాయి.

## అక్బర్‌పేట-భూంపల్లి ప్రధాన కూడలి వద్ద టివిలో వీక్షిస్తున్న ప్రపంచ వరల్డ్ కప్ క్రికెట్ మ్యాచ్

**దుబ్బాక(అక్బర్‌పేట భూంపల్లి), నవంబర్, 19 ప్రభాతవార్త:**

ప్రపంచ వరల్డ్ కప్ సందర్భంగా అక్బర్‌పేటభూంపల్లి మండల కేంద్రంలో ప్రధాన కూడలిలో అక్బర్‌పేట గ్రామ కమిటీ అధ్యక్షుడు మండల కుమార్, ఉప సర్పంచ్ నరేష్ గౌడ్, మండల స్వామి, బాల్‌నర్స గౌడ్, లక్ష్మణ్, సాయిరాం, బోద్దు శివ కుమార్, బాలు, అజయ్, విజయ్, ఎండి హైమద్‌లు కలసి ఎల్ఈడి టీవిని ఏర్పాటు చేశారు. ఎల్ఈడి టీవి ఏర్పాటు చేయగా ప్రయాణికులు, క్రికెట్ ప్రియులు ప్రపంచ వరల్డ్ కప్‌ని ఎంతో ఆసక్తిగా వీక్షించారు. బ్యాటింగ్ ఇండియ కావడంతో అలాగే కూడలిలో క్రికెట్ ప్రియులు నిలుచుని ప్రపంచ కప్‌ని వీక్షిస్తూ సంతోషం వ్యక్తం చేశారు. ప్రపంచ వరల్డ్ కప్‌లో ఇండియ గెలువాలని క్రికెట్ ప్రియులు వేచి చూస్తున్నారు. ప్రపంచ వరల్డ్ కప్‌లో ఇండియ గెలుపొందాలని ఆకాంక్షించారు.



వరల్డ్ కప్ మ్యాచిని వీక్షిస్తున్న క్రీడాభిమానులు

# కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించిన అధికారులు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

శాసనసభ సాధారణ ఎన్నికల ప్రక్రియలో భాగంగా అదివారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్ హుస్నాబాద్, సిద్దిపేట, దుబ్బాక, గజ్వేల్ నియోజకవర్గాల జనరల్ పరిశీలకులు జయశ్రీ, ఎస్, భోజ్, మన్మోహన్ ప్రసాద్‌తో కలిసి సిద్దిపేట పట్టణ శివారులోని పొన్నాల ఇందూరు ఇంజనీరింగ్ కళాశాలలో జిల్లాలోని 4 నియోజకవర్గాలకు సంబంధించిన స్ట్రాంగ్, కౌంటింగ్ కేంద్రాల పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సిద్దిపేట నియోజకవర్గం రిసెప్షన్, స్ట్రాంగ్‌రూమ్, ఓట్ల లెక్కింపునకు డిబ్లాక్‌ను, హుస్నాబాద్ స్ట్రాంగ్‌రూమ్, ఓట్ల లెక్కింపుకు సీబ్లాక్, గజ్వేల్ స్ట్రాంగ్ రూం, ఓట్ల లెక్కింపుకు ఇ బ్లాక్, దుబ్బాక ఏ బ్లాక్‌ను కేటాయించడంతో పనులు పరిశీలించి పరిశీలకులకు వివరించారు. స్ట్రాంగ్ రూంలో ఈవీఎం మిషన్లు ఉంచడానికి ఐరన్ ర్యాక్‌లు ఈసీఐ మార్గదర్శకాల ప్రకారం స్ట్రాంగ్ రూంను తయారీ, 24 గంటలు స్ట్రాంగ్ రూం చుట్టూ కవర్ అయ్యే విధంగా సీసీ కెమెరాల ఏర్పాటు కౌంటింగ్ సెంటర్‌లో ఓట్ల లెక్కింపునకు ఫర్నిచర్‌లతో కౌంటర్లు ఏర్పాటు చేయాలని ఏజెన్సీకి తెలిపారు. నియోజకవర్గ స్ట్రాంగ్ రూమ్,కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటు బాధ్యతలు పూర్తిగా నియోజకవర్గ రిటర్నింగ్ అధికారిది మాత్రమేనని తెలిపారు.



ఇందూరు ఇంజనీరింగ్ కళాశాలలో స్ట్రాంగ్, కౌంటింగ్ కేంద్రాల పరిశీలిస్తున్న ఎన్నికల అధికారులు

ఆర్వోలు ప్రతి రోజు కళాశాలలో పనులు పూర్తి చేసే వరకు పర్యవేక్షించాలన్నారు. వాహనాల పార్కింగ్ కోసం మైదానం చదును చేయాలన్నారు. ఈవీఎంలు భద్రపరిచే స్ట్రాంగ్ రూంల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. నియోజకవర్గంలోని పోలింగ్‌స్టేషన్ నుంచి ఈవీఎం మిషన్లు బస్సులలో సెక్టర్ అధికారులు, పోలీసు ఎస్కార్ట్‌తో ఇందురూ కళాశాలకుతీసుకొచ్చేలా ప్రణాళికలు తయారు చేసుకోవాలన్నారు. ఓట్ల లెక్కింపు రోజు మీడియా పాయింట్ బాధ్యతలు తీసుకోవాలని డిపిఆర్ఓ రవికుమార్‌కు సూచించారు.

**ఎస్ఎస్‌టి సెంటర్ పరిశీలన**

రాజీవ్ రహదారి నాగులబండ సమీపంలో ఏర్పాటు చేసిన ఎస్ఎస్‌టి పొన్నాల సెంటర్‌ను జిల్లా ఎన్నికల అధికారి, పరిశీలకులు పరిశీలించారు. విధిగా ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలన్నారు. రాజీవ్ రహదారి నుంచి పొన్నాల గ్రామంలోకి వెళ్లే మార్గంలో బ్రిడ్జి పనలు వేగంగా పూర్తి చేయాలని పిఆర్ ఈఈకి సూచించారు. వారివెంట సీపీ శ్వేత, ఆర్వోలు గరిమా అగర్వాల్, రమేష్‌బాబు, బాన్సీలాల్, బెన్‌షాలం, ఏసీపీలు చంద్రశేఖర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, సతీష్‌కుమార్, రమేష్, ఏఆర్వోలు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణకు బిఆర్ఎస్ కట్టుబడి ఉంది

**మంత్రి తన్నీరు హరీష్‌రావు**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

ఎస్సీ వర్గీకరణకు బిఆర్ఎస్ కట్టుబడి ఉందని రాష్ట్రం ఏర్పడిన తొలినాళ్లలోనే అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి బిల్లు ఆమోదించాలని కేంద్రానికి పంపామని మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలో అదివారం బిఆర్ఎస్ పార్టీకి సంపూర్ణమైన మద్దతు అంటూ టి.ఎమ్మార్పీఎస్ ప్రకటించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్ ఎన్నో ఏళ్ల కోరిక అని వర్గీకరణ సమస్య పరిష్కరించాలని స్వయంగా ప్రధానమంత్రిని కలిసి విన్నవించారని గుర్తు చేశారు. రెండోసారి సైతం అసెంబ్లీలో తీర్మానం చేసి వెంటనే వర్గీకరణ పూర్తి చేయాలని కేంద్రాన్ని బిఆర్ఎస్ సర్కారు డిమాండ్ చేసిందన్నారు. ఎస్సీ వర్గీకరణను కేంద్ర ప్రభుత్వం 9 ఏళ్లు పట్టించుకోకుండా ఎన్నికలు రాగానే కొత్త కమిటీ పేరిట కొత్త నాటకం ఆడుతుందన్నారు. వర్గీకరణ కోసం కమిటీ కాదు బిల్లు పెట్టాలని బిల్లు పెడితే బిఆర్ఎస్ మద్దతు ఇస్తుందన్నారు. బిఆర్ఎస్‌కు రాజకీయాలకంటే వర్గీకరణే ముఖ్యమని..వెంటనే బిల్లు పెట్టి చట్ట బద్దత కల్పించాలన్నారు. కార్యక్రమంలో టి.ఎమ్మార్పీఎస్ నాయకులు వంగపల్లి శ్రీనివాస్, గుర్రాల శ్రీనివాస్, బబ్బురు కనకయ్య(ఏసు), శివ, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు. కాగా ఒకే రోజు 21 అసోసియేషన్ మంత్రికి మద్దతు త్వరలో జరిగే ఎన్నికల్లో మంత్రి హరీష్‌రావుకు తమ సంపూర్ణ మద్దతు అంటూ అదివారం ఒకే రోజు 21 అసోసియేషన్లు ఏకగ్రీవ తీర్మానం చేసి అందించారు.



టి.ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు



దుర్గామాతను దర్శించుకుంటున్న భక్తులు(ఇన్‌సెట్‌లో వన దుర్గామాత

## ఏడుపాయల్లో భక్తుల సందడి

**పాపన్నపేట, నవంబర్ 19, ప్రభాతవార్త:** ఏడుపాయల వనదుర్గా మాత సన్నిధిలో ఆదివారం పెద్దఎత్తున భక్తుల సందడి నెలకొంది. పలు ప్రాంతాల నుండి ఏడుపాయల చేరుకున్న భక్తులు మంజీరా నదిలోని వివిధ పాయల్లో పుణ్యస్నానాలుచేసి దుర్గామాతను దర్శించుకొని మొక్కులను చెల్లించుకున్నారు. పలువురు భక్తులు అమ్మవారికి ఒడి బియ్యం, కుంకుమార్చనలు, తలనీలాలు, బోనాలను సమర్పించి మొక్కుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఏడుపాయల చైర్మన్ సతెల్లి బాలాగౌడ్, ఈవో మోహన్‌రెడ్డి, సిబ్బంది సూర్యశ్రీనివాస్, మధుసూధన్‌రెడ్డి, రవివీర్‌కుమార్, లక్ష్మీనారాయణ, ప్రతాప రెడ్డి, తోట నర్సింలు, వరుణాచారి, రాజు,శ్రీకాంత్, సంతోష్, యాదగిరి తదితరులు ఏర్పాటు చేశారు. వేద పండితులు శంకర శర్మ, పార్థివ శర్మ, మురళీధర్ తదితరులు పూజలు నిర్వహించారు.

## వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ఘనంగా మాస కళ్యాణం

**రామాయంపేట, నవంబర్ 19, ప్రభాతవార్త :** రామాయంపేట పట్టణంలో ఉన్న శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ఆదివారం నాడు ఘనంగా మాస కళ్యాణం నిర్వహించారు. శ్రవణ నక్షత్రం రోజున అంగరంగ వైభవంగా స్వామి వారి కళ్యాణం జరిగింది. కళ్యాణంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి కృపకు పాత్రులు అయ్యారు. దేవస్థానం ప్రధాన అర్చకులు వెంకటరమణాచార్యులు ఆధ్వర్యంలో కళ్యాణం జరిగింది. శ్రీ వెంకటేశ్వర శ్రవణా నక్షత్ర యుక్త మాస కళ్యాణ గ్రూప్ ఆధ్వర్యంలో జరిగిన ఈ మాస కళ్యాణంలో ఎనిశెట్టి శ్రీవాణి, నవజ్యోతి, ఎం.వి.సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు. ఈ కళ్యాణాన్ని గత ఆరు సంవత్సరాలుగా నిర్వాహకులు కొనసాగిస్తున్నారు.



వెంకటేశ్వరస్వామి మాస కళ్యాణంలో పాల్గొన్న మహిళలు

# మెదక్ నియోజకవర్గంలో ప్రచారాల హోరు..

**మరో పది రోజుల్లో ముగియనున్న ప్రచారం**

**చిన్నశంకరంపేట, నవంబర్ 19,ప్రభాతవార్త:**

మెదక్ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో విమర్శలు.. ప్రతి విమర్శలతో ఎన్నికల ప్రచారంలో జోరు పెరిగింది. ఎక్కడచూసినా ప్రతి రోజు ప్రధాన రాజకీయ పార్టీల నాయకుల ప్రచారాల జోరు రోజు కనిపిస్తుంది. ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా నిత్యం గ్రామాల్లో, పట్ట ణాల్లో ఉదయం నుంచి గడప గడపకు తిరుగుతూ ప్రచార హోరు జోరును కొనసాగిస్తున్నారు.మాపార్టీకి ఓటేయ్యండి అంటే మా పార్టీకి ఓటేయ్యండి అని అభ్యర్థులు, కార్యక ర్తలు, నాయకులు ఆయాపార్టీల మేనిఫెస్టో, కరపత్రాలు, ఎన్నికల గుర్తుల బొమ్మలను చూపెడుతూ ప్రజలను వేడు కుంటున్నారు. ఎన్నికల్లో ప్రచారాల కోసం ప్రధాన పార్టీలకు చెందిన చిన్న నేతల నుండి, పెద్ద నేతలవరకు ఓటువేసి గెలిపించండి అంటూ ఓటర్లను చుట్టముట్టి ఉక్కిరి బిక్కిరి చేస్తున్నారు. ముఖ్యంగా గ్రామాల్లోని వ్యవసాయ కూలీలను ప్రచారాలకు వాడుకుంటున్నారు. ప్రధాన పార్టీలు ఇందుకోం ప్రతి రోజు 10వేల నుండి 20వేల వరకు బూత్‌ల వారీగా డబ్బులను ఖర్చుపెడుతూ ప్రచారాలను ఉధృతం చేస్తున్నారు. దీంతో ఆ పార్టీ పోగానే ఈ పార్టీ తరుపున కండువాలు కప్పుకొవడం చాలచోట్ల కనిపించింది. ఈ అసెంబ్లీ ఎన్నికల వల్ల గ్రామాల్లో, పట్టణాలలో ప్రచారాల్లో పాల్గొనేవారి కోసం పార్టీల అభ్యర్థులు భోజనాలను ప్రతి రోజు అందిస్తున్నారు.

మెదక్ అసెంబ్లీ నియోజకవర్గస్థానం కోసం ఆయా పార్టీల అభ్యర్థులు ఆరాటపడుతున్నారు. ఒకరిని మించి వేరొకరు ప్రచారాలు నిర్వహిస్తున్నారు. మరో పదిరోజుల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పట్టణంతోపాటు, గ్రామాలు, పల్లెలు, తండాలలో ప్రచార హోరు రోజు రోజుకు పెరుగుతుంది. అధికార పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా, సిట్టింగ్ ఎమ్మెల్యే పద్మారెడ్డి మూడోసారి హ్యాట్రిక్ సాధించాలనే ఆరాట పడుతూ ఆపరేషన్ ఆకర్ష్ పేరిట ఇతర పార్టీలకు చెందిన ప్రధాన నాయకులను, కార్యకర్తలను తమ పార్టీలో చేర్చుకుంటూ ఓటు బ్యాంకును కాపాడుకోవడానికి విశ్వప్రయత్నం చేస్తున్నారు. కాంగ్రెస్, బిజెపి నాయకులను తమవైపు మళ్లించుకుంటూ ప్రచారాన్ని సాగిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన రాష్ట్ర నాయకుల్ని, జిల్లా నాయకులను, ఎంపీటీసీలను బిఆర్ఎస్‌లో చేర్చుకుంటున్నారు. వీరితోపాటు కొన్ని సంఘాలు, కమ్యూనిటీల నాయకులు, సభ్యుల్ని కలిసి వారికి కావాల్సిన హామీలనిస్తూ ప్రచారం సాగిస్తున్నారు. ఇప్పటికే మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి మ్యాడం బాలక్రిష్ణ, జిల్లా అధ్యక్షుడు కంఠారెడ్డి, తిరుపతి రెడ్డి, డిసిసి కార్యదర్శి పోతరాజు రమణ,చిన్నశంకరంపేట కాంగ్రెస్ ఎంపీటీసీలు, ఇతర జిల్లా, మండల నాయకులు, బిఆర్ఎస్‌లో చేరారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను వివరిస్తూ ప్రచారంలో ముందుకు సాగుతున్నారు.

మైనంపల్లి రోహిత్‌రావు ఎంట్రితో మెదక్ అసెంబ్లీ ఎన్ని కలు రసవత్తరంగా మారాయి. మెదక్ ఎమ్మెల్యే పద్మారెడ్డి నియోజవర్గానికి చేసిందేమి లేదనే ప్రచారంలో దూసుకెళ్తున్నారు. రాజకీయ రంగ ప్రవేశం చేయకముందు నుంచే మైనంపల్లి సోషల్ సర్వీస్ ద్వారా కరోనా సమయంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి యువతను ఆకర్షించారు. మెదక్ నియోజకవర్గంలో అనేక గ్రామాలలో బోర్లు, తల్లి తండ్రులు లేనివారికి ఫిక్స్‌డ్ డిపాజిట్లు, ఆర్థిక సహాయాలు చేస్తూ ప్రజల ఆదరణ పొందారు. తనతో పాటు ఆయన సతిమణి శివాని భర్త గెలుపుకోసం శాయశక్తుల కష్టడుతుంది. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రోహిత్‌రావును ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తారని, కాంగ్రెస్ పార్టీ మెనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారంటీల గురించి ప్రజలకు వివరిస్తూ విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు.

బిజెపి నుంచి మెదక్ అసెంబ్లీ అభ్యర్థిగా బరిలో నిలిచిన పంజా విజయ్ నాకు అవకాశం ఇస్తే మెదక్‌ను అభి వృద్ధి చేస్తాననే హామీతో ప్రచారం నిర్వహిస్తున్నారు. బిజెపి అధిష్టానం అభ్యర్థిని తొలుత ప్రకటించకపోవడంతో నాయకులు, కార్యకర్తల్లో అసంతృప్తితో పాటు ఆందోళన మొద లైంది. ఆలస్యంగా అభ్యర్థిని ప్రకటించడంతో అప్పటికే కొందరు నాయకులు, కార్యకర్తలు ఇతర పార్టీలోకి వెళ్లగా, అభ్యర్థిని ప్రకటించాక నందు జనార్ధన్‌రెడ్డి, అలాగే మాజీ జడ్పీటీసీ స్వరూపసురేందర్‌లు పార్టీలు మారారు. అయితే బిజెపి నాయకులు, కార్యకర్తలు అధిష్టానం నిర్ణయమే శిరో ధార్యం అని పంజా విజయం గెలుపు కోసం ముమ్మర ప్రచారం చేస్తున్నారు. ఈ పోటీలో ప్రజలు ఎవరివైపు నిలుస్తారో అన్నది ఎన్నికల ఫలితాలతో తేలనుంది.




ఎన్నికల సంఘం ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ

## ఓటు హక్కు వినియోగించుకోండి

**-వినూత్న ప్రచారం చేస్తున్న ఎన్నికల సంఘం**

**అమీన్‌పూర్, నవంబర్ 19 ప్రభాతవార్త:** ఆగు..ఆలోచించు.. ఓటేయ్, మేము ప్రతిసారి ఓటువేస్తాం..! మరి మీరు..? ఆగండి.. ఆలోచించండి.. ఓటు వేయండి అంటూ ఎన్నికల సంఘం ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు ఓటర్లను ఆకర్షిస్తున్నాయి. అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలో వివిధ రంగాలకు చెందిన ఓటర్లను చైతన్యపరుస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరిగింది. తెలంగాణ సాధారణ ఎన్నికల్లో భాగంగా అధికంగా ఓట్లు నమోదు చేసేందుకు ఎన్నికల సంఘం వినూత్న కార్యక్రమానికి తెరలేపింది. ముఖ్యంగా యువతను, కార్మికులను, వ్యవసాయానికి చెందిన ఓటర్లను ఆకట్టుకునేందుకు అమీన్‌పూర్ మున్సిపాలిటీ ప్రధాన కూడళ్లలో ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఫ్లెక్సీల్లో వ్యాఖ్యలు ప్రతి ఒక్కరి చూపు ఆకట్టుకునే విధంగా ఉన్నాయని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## నేడు నర్సాపూర్‌కు టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి రాక

**శివ్వంపేట, నవంబర్ 18 ప్రభాతవార్త:** ఈ నెల 20న నర్సాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగే బహిరంగసభకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి హాజరు కానున్నారని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కె.సుదర్శన్‌గౌడ్, పార్టీ ముఖ్యనేత పులిమామిడి నవీన్ గుప్త ఆదివారం మాట్లాడుతూ తెలిపారు.నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఆవుల రాజిరెడ్డిని గెలిపించాలని, కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీతో ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ వైపే మొగ్గు చూపుతూ చేయి గుర్తుకే ఓటు వేసానతరని సుదర్శన్‌గౌడ్, నవీన్‌గుప్తలు మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. టీపీసీసీ చీఫ్ హాజరయ్యే నర్సాపూర్ బహిరంగ సభకు శివ్వంపేట మండలం నుండి గ్రామ శాఖ అధ్యక్షుల ఆధ్వర్యంలో పెద్దఎత్తున నాయకులు, కార్యర్తలు, పార్టీ శ్రేణులు హాజరు కావాలని వారు విజ్ఞప్తి చేశారు.

**కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం**

## మూడు గంటల కరెంటు ఇస్తుంది

**మంత్రి హరీష్‌రావు**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

కర్ణాటక ఎన్నికల్లో తప్పుడు ప్రచారం చేసి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి రాగానే విద్యుత్ కోతలు విధిస్తుందని కాంగ్రెస్ పార్టీయేనని మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలో అదివారం బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు అయా పార్టీలకు రాజీనామాలు చేసి మంత్రి సమక్షంలో బిఆర్ఎస్ తీర్థంపుచ్చుకున్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి అహ్వానించి మాట్లాడారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం మూడు గంటల కరెంటు మాత్రమే ఇస్తుందన్నారు. బిఆర్ఎస్ సర్కారు విద్యుత్ రంగంలో దేశానికే రోల్ మోడల్‌గా నిలిచిందన్నారు. వ్యవసాయ రంగానికి 24 గంటల ఉచిత కరెంటు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. కూట్లో రాయి తీయలేనోడు ఏట్లోని రాయి తీసినట్లు కాంగ్రెస్ పార్టీ వ్యవహారం ఉందన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీకి ఎందుకు ఓట్లు వేశామని బాధపడుతున్నారని తెలిపారు. అన్ని వర్గాల ప్రజల కోసం అలోచించే వ్యక్తి సిఎం కెసిఆర్ అని రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారని తెలిపారు. తాగు, సాగు, కరెంటు కష్టాలు తొలిగించారని గుర్తు చేశారు. అద్భుతమైన మేనిఫెస్టోను బిఆర్ఎస్ విడుదల చేసిందన్నారు.

## మురళీకృష్ణాలయంలో నేచురోపతి, న్యూరోపతి వైద్య శిబిరం

**గజ్వేల్ టౌన్, నవంబర్ 19 (ప్రభాతవార్త):** గజ్వేల్ పట్టణంలోని శ్రీ మురళీకృష్ణాలయంలో ఆదివారం నేచురోపతి, న్యూరోపతి వైద్య శిబిరాన్ని ప్రెషర్ రీసెర్చ్ అండ్ ట్రీట్మెంట్ సంస్థాన్ జోద్‌పూర్ రాజస్థాన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్యులు సంతోష్‌గోస్వామి, విష్ణుగోస్వామిలు మాట్లాడుతూ ఆక్యుప్రెషర్ మ్యాగ్నెట్ వైబ్రేషన్ అండ్ ఫిజియోథెరపీ, అధిక బరువు, రక్తపోటు, మధుమేహం, ఎసిడిటీ, తలనొప్పి, కీళ్ల నొప్పులు, తుంటి నొప్పులు, ఆర్థరైటిస్ ఆస్తమా, బ్రంకైటిస్, నిద్రలేమి, థైరాయిడ్, చెవి, ముక్కు సంబంధిత చికిత్సలు చేయడం జరుగుతుందన్నారు. చికిత్స కొరకు రిజిస్ట్రేషన్ ఫీజు రూ.200లతో ఈనెల 23వ తేదీ వరకు ఐదు రోజుల పాటు చికిత్స చేయడం జరుగుతుందన్నారు. 23వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు, సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు శిబిరం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులతో పాటు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అప్పుల్లో మొదటిస్థానంలో రాష్ట్రాన్ని నిలిపిన ఘనత కెసిఆర్‌దే

**బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి రఘునందన్‌రావు**

**దుబ్బాక(అక్బర్‌పేట భూంపల్లి), నవంబర్, 19 ప్రభాతవార్త:**

మద్యం, అప్పుల్లో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో నిలిపిన ఘనత సిఎం కేసిఆర్‌కే దక్కుతుందని బిజెపి అభ్యర్థి రఘునందన్‌రావు అన్నారు. ఆదివారం అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని రుద్రారం, చౌదర్‌పల్లి, ఎనగుర్తి, బొప్పాపూర్ గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అన్ని గ్రామాలతో పాటు రఘునంధన్‌రావు స్వగ్రామం బొప్పాపూర్‌లో డప్పు చప్పుళ్లతో, మహిళలు బోనాలతో ఘనంగా స్వగాతం పలుకుతూ గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ వస్తే ఇంటికో కొలువు, పొలాలకు నీళ్లు, వస్తాయి అనుకున్నాం కానీ ఇప్పటికి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందన్నారు. గ్రామలు అభివృద్ధి జరుగుతున్నాయో లేదో కానీ పుష్కలంగా మద్యం మాత్రం దొరుకుతుందన్నారు. ఈ ఎన్నికల్లో ఓటు వేసి రాష్ట్రంలో బిజెపిని బలపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు అరిగె కృష్ణ, ఎంపిటిసి బొల్లారం కనకయ్య, బిజెవైఎం రాష్ట్ర కన్వీనర్ జలేందర్ రెడ్డి, చుక్కరాజు, ఇస్తారి నారాయణ, బండ్లకాడి బిక్షపతి, పిట్ల మహేష్, ద్యానబోయిన శ్రీకాంత్, పర్స శ్రీనివాస్, అరిగె అంజనేయులు, భాను ప్రసాద్, పర్స ఎల్లం, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రఘునందన్‌రావు

# కంటోన్మెంట్‌లో త్రిముఖ పోటీ

**సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో త్రిముఖ పోటీ కొనసాగుతుంది. ప్రధాన పార్టీలకు చెందిన దివంగత ఎమ్మెల్యే సాయన్నకూతురు లాస్య నందిత బిఆర్ఎస్ అభ్యర్థి,ఎన్.శ్రీగణేష్ బిజెపి అభ్యర్థి, ప్రజా గాయకుడు దివంగత గద్దర్ కుమార్తె డాక్టర్ జి.వి.వెన్నెల కాంగ్రెస్ ప్రధాన పార్టీలకు చెందిన అభ్యర్థులు తమ గెలుపు కోసం పోటా పోటీతో ప్రచారం కొనసాగిస్తున్నారు.**

కంటోన్మెంట్, నవంబర్ 19 ప్రభాతవార్త: నియోజకవర్గంలోని ప్రముఖ పార్టీలకు చెందిన ప్రముఖ నాయకులను తమవైపు మళ్లించుకునేందుకు పోటీ పడుతున్నారు. ఆయా పార్టీల లో పనిచేసిన నాయకులకు పార్టీలో సరైన గుర్తింపు లేక పోవడం వల్ల వారికి నచ్చి పార్టీలో తీర్థం పుచ్చుకుంటున్నారు. కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ నేత ముప్పిడి గోపాల్, కంటోన్మెంట్ వికాస్ మంచ్ నేతలు సంకి రవిందర్ బాబు,గద్దం ఏబేలు, సీనియర్ కాంగ్రెస్ నేత డి.బి.దేవేందర్ (దేవుడు), కంటోన్మెంట్ 5వ వార్డుకు చెందిన సామాజిక కార్యకర్త తేలుకుంట సతీష్ గుప్తలు ఇటీవల రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. దీంతో బిఆర్ఎస్ అభ్యర్థి లాస్యకు మరింత బలం ఏర్పడింది. అదే విధంగా 7వ వార్డుకు చెందిన బిఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు,తెలంగాణ జాగృతి కన్వీనర్ నాగినేని సరిత, కంటోన్మెంట్ టీడిపి నాయకులు జె.నరి ్సంగ్ రావ్, ఎన్.అంజయ్య ముదిరాజ్, మధు సూదన్, మేకల చంద్రశేఖర్, కట్టెల శ్రీనివాస్ యాదవ్, నాగరాజు గౌడ్, కైలాస్ గౌడ్‌లతో పాటు బిఆర్ఎస్ సీనియర్ నేత, సుబ్రమణ్య స్వామి దేవాలయం మాజీ చైర్మన్ రేపాల వెంకటేశ్వర్లు ఆ పార్టీలకు రాజీనామా చేసి బిజెపి అభ్యర్థి ఆయా శ్రీ గణేష్‌కు విజయానికి మద్ధతు తెలుపుతున్నారు. అదే విధంగా ప్రజా గాయకుడు దివంగత గద్దర్ కుమార్తె జి.వి.వెన్నెల తమ విజయం కోసం విస్తృ తంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. వెన్నెల విజయానికి మద్ధతుగా దళిత సంఘాలు, కళా బృందాలు, గద్దర్ అభిమాన సంఘాలు, ఉస్మానియా జేఏసి విద్యార్థి సంఘాలు వెన్నెల విజయానికి సంపూర్ణ మద్ధతు తెలుపుతున్నాయి. దీంతో కంటోన్మెంట్ నియోజకవర్గంలో ప్రధాన పార్టీలకు చెందిన అభ్యర్థులు లాస్య బిఆర్ఎస్,శ్రీగణేష్ బిజెపి, వెన్నెల కాంగ్రెస్‌ల అభ్యర్థుల మధ్యన తీవ్ర పోటీ ఏర్పడుతుంది. ఆయా పార్టీలకు చెందిన అభ్యర్థులు పోటా పోటీతో ప్రచారం నిర్వహిస్తున్నారు.

# అభివృద్ధి చేశాను.. మరోమారు ఆశీర్వదించండి : ప్రకాశ్‌గౌడ్

**బండ్లగూడ కార్పోరేషన్‌లో ప్రచారం చేసిన ఎమ్మెల్యే**



బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్‌లో ప్రచారం చేస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థి ప్రకాశ్‌గౌడ్

నార్సింగి, నవంబర్ 19 ప్రభాతవార్త : గత 15.ఏళ్లుగా రాజేంద్రనగర్ నియోజకవర్గంను అభివృద్ధిచేశానని... మరో మారు నన్ను ఆశీర్వదించాలని... ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్‌లోని 17.వ,వార్డులో మాజీ సర్పంచ్ మద్దెల యాదయ్యగౌడ్, కార్పోరేటర్ లతా ప్రేమ్‌గౌడ్ స్థానికులతో కలిసి ఎమ్మెల్యే బ్రేక్‌ఫాస్ట్ చేశారు. ఈ సందర్భంగా పలు కాలనీలలో జోరుగా ప్రచారం నిర్వహించారు. అనంతరం ప్రకాశ్‌గౌడ్ మాట్లాడుతూ కుగ్రామాల సమ్మిళితంగా ఉన్న రాజేంద్రనగర్‌ను వందల కోట్లను ఖర్చు చేసి ప్రణాళికబద్ధంగా అభివృద్ధి చేసి హైటెక్‌సిటీకీ ధీటుగా మార్చామన్నారు. కోకాపేటలో ఏకంగా 100.కోట్లకు ఎకరం భూమి పలుకడం వెనుకాల బిఆర్ఎస్ ప్రభుత్వ కృషి ఎంతగానే దాగుందన్నారు. ఇప్పుడు గండిపేట మండలంలో ఏ గ్రామానికెళ్లినా భూముల ధరలు ఏకంగా 60,70కోట్ల వరకు పలుకుతున్నాయని, ఫలితంగా ఈ ప్రాంత ప్రజలంతా కోటీశ్వరులయ్యారన్నారు. పనిచేసే ప్రభుత్వానికి అండగా ఉంటేనే మళ్లీ అభివృద్ధి వేగంగా జరుగుతుందని, కారు గుర్తుపై ఓట్లేసి ప్రజలంతా తమ మద్దతును తెలుపాలని ప్రకాశ్‌గౌడ్ కోరారు. ఇన్నాళ్లు కనిపించని నాయకులు ఒక్కసారిగా మీ ఇళ్ల ముందుకు వచ్చి మాకే ఓట్లు వేయాలని కోరుతుండడం హాస్యాస్పందంగా ఉందన్నారు. ప్రజలంతా తిరుగబడాలని ఎందుకు మీకు ఓట్లు వేయాలని నిలదీయాలని సూచించారు. నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ వారి ఇబ్బందులను దూరం చేస్తున్న బిఆర్ఎస్‌కు ప్రజలందరూ అండగా నిలువాలని పేర్కొన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండింటికి సమ ప్రాధాన్యతనిస్తూ తెలంగాణను దేశం లోనే అగ్ర భాగాన నిలబెట్టిన సీఏం కేసీఆర్‌కే మళ్లీ అధికారం అప్పగించాలంటే, ప్రజలంతా కారు గుర్తుపై ఓట్లు వేసి నాకు భారీ మెజారిటీని కట్టబెట్టాలని సూచించారు. ఆసరా పించన్లు, కళ్యాణలక్ష్మీ, కేసీఆర్ కిట్లు, రైతు బంధు, రైతు భీమా, ధాన్యానికి గిట్టుబాటు ధర రావాలన్నా, ఇంటింటికి మంచినీటి సరఫరా సవ్యంగా జరుగాలన్నా బిఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ రావాలన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ మహేందర్‌గౌడ్, అధ్యక్షులు సురేష్‌గౌడ్, సహ కార సంఘం చైర్మన్ రాందాస్, సీనియర్ నేత ప్రేమ్‌గౌడ్, స్థానికులు వెంకట్‌రెడ్డి, ప్రభాకర్‌గౌడ్‌లతో పాటు వివిధ కాలనీల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అభివృద్ధి బిఆర్ఎస్‌తోనే సాధ్యం: మంత్రి కెటిఆర్

**అడ్డగుట్ట, సీతాఫల్‌మండిలలో కేటీఆర్ రోడ్‌షోకు అపూర్వ స్పందన**


అడ్డగుట్ట రోడ్‌షోలో ప్రసంగిస్తున్న మంత్రి కేటీఆర్, చిత్రంలో సికింద్రాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్

అడ్డగుట్ట, సికింద్రాబాద్, నవంబర్ 19 ప్రభాతవార్త: తెలంగాణకు హైద్రాబాద్ అన్నం పెట్టే అమ్మలాంటిదని, కేసీఆర్ పాలనలో కులం, మతం పేరుతో కుంపట్లు లేవని, ప్రాంతాల పేరుమీద గొడవలు లేవని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే అన్ని రంగాలలో అభివృద్ధి చెందడంతో పాటు ప్రజా సంక్షేమ పథకాలు అమలవుతాయని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా అడ్డగుట్ట, సీతాఫల్‌మండిలలో ఏర్పాటు చేసిన రోడ్ షోలలో పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తొమ్మిదిన్నర సంవత్సరాలలో డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్, బీఆర్ఎస్ సికింద్రాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మారావు గౌడ్ నియోజకవర్గం అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. రూ. 40 కోట్లతో తుకారంగేట్ ఆర్‌యూబీ నిర్మాణం, సీతాఫల్‌మండిలో మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్, కుట్టి వెల్లోడి ఆస్పత్రి, డిగ్రీ కళశాల,లాలాపేట్, అడ్డగుట్టలలో రూ. 12 కోట్లతో వంద పడకల ఆస్పత్రి వంటి అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. నగరంలో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు మెట్రో నిర్మాణం పనులు విస్తరిస్తామని అన్నారు. గృహలక్ష్మీ పథకాన్ని అమలు జరుపుతామని అన్నారు. జరుగనున్న ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యాక్రమంలో బీఆర్ఎస్ అభ్యర్థి, డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్‌రెడ్డి, అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్న శ్రీనివాస్, బీఆర్ఎస్ యువనేతలు రామేశ్వర్ గౌడ్, పల్లె లక్ష్మణ్‌రావు గౌడ్ ఇతర నేతలు పాల్గొన్నారు.

# వ్యక్తిని చూసి ఓటు వేయండి.. సిపిఐ నాయకులతో కలిసి శేరిలింగంపల్లిలో ప్రచారం

**నిరంతరం అందుబాటులో ఉంటా: శేరిలింగంపల్లి కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్**


సిపిఐ నాయకుడు నారాయణతో కలిసి ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్

సైబరాబాద్ ప్రతినిధి, నవంబరు 19 ప్రభాతవార్త : మూడే పర్యాయాలు కార్పొరేటర్‌గా పనిచేసినా, ఎటువంటి అవినీతి ఆరోపణలు లేకుండా పాలప సాగించానని, రానున్న ఎన్నికల్లో వ్యక్తిని చూసి ఓటు వేస్తే నిరంతరం శేరిలింగంపల్లి ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి అభ్యర్థి వి.జగదీశ్వర్‌గౌడ్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని పలు కాలనీలు, బస్తీల్లో సిపిఐ నాయకులు నారాయణతో కలిసి ప్రచారం నిర్వహించారు. పలు కాలనీల్లో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో సైతం పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగదీశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తనను శేరిలింగంపల్లి ఎమ్మెల్యేగా గెలిపిస్తే నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి సేవకుడిగా పనిచేస్తానని అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న సమయంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నో సంక్షేమ పథకాలతో జనరంజకంగా పాలించిందని అన్నారు. సంక్షేమ పథకాలు అర్హులైన నిజమైన లబ్ధిదారులకు చేరాలంటే హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. కుల, మత, ప్రాంత, వర్గ భేదాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని, ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలో తీసుకువచ్చిన డయల్ 100 ఎన్నో వేల మంది ప్రాణాలను కాపాడిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మరోసారి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే పార్టీ ప్రకటించిన 6సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. వివేకానందనగర్, గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ముప్పా, మియాపూర్ దీప్తిశ్రీనగర్‌లో జగదీశ్వర్‌గౌడ్ కుమార్తె హారిక గౌడ్ ఎన్నికల ప్రచారం నిర్వహించి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు రమేష్ మండవ, వాసు, శ్రీనివాస్‌లతో పాటు కాంగ్రెస్, సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిని కలిసిన ఉద్యోగులు

అఫ్జల్‌గంజ్, నవంబర్19 ప్రభాతవార్త:మలిదశ తెలంగాణ ప్రజా ఉద్యమంలో మమేకమై కీలకఘట్టాల్లో చురుగా పాల్గొన్నామని, తెలంగాణ గడ్డపై పుట్టి స్థానికత కల్గిన సుమారు 600మందిపైగా ఉద్యోగులం స్వరాష్ట్రంలో ఉద్యోగాలు చేసే అవకాశాన్ని కోల్పోయామనితెలంగాణ నేటివ్ ఎంప్లాయిన్ వర్కింగ్ ఇన్ సీమాంధ్ర సంఘం పేర్కొన్నారు.రాష్ట్ర విభజన తర్వాత ఉద్యోగులను నిబంధనలను బిన్నంగా తమను ఆంధ్రప్రదేశ్‌కుకేటాయించి పంపించారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు


ప్రచారంలో పాల్గొన్న మాధవరం కృష్ణారావు

కెపిహెచ్‌బి కాలనీ, నవంబర్ 19, ప్రభాతవార్త : కూకట్‌పల్లి బిఆర్ఎస్ అభ్యర్థి మాధవరం కృష్ణారావు ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఓవైపు కాలనీ అసోసియేషన్లు, కుల సంఘాలతో సమావేశాలు నిర్వహిస్తూనే, మరోవైపు పాదయాత్రలు, రోడ్ షోలు నిర్వహిస్తున్నారు. ప్రచారంలో భాగంగా ఆదివారం బాలానగర్ డివిజన్‌లోని స్థానిక కార్పోరేటర్ రవీందర్‌రెడ్డితో కలిసి రాజు కాలనీ, వినాయక్ నగర్, ఫీరోజ్ గూడ, దిల్కుష్ నగర్‌లలో రోడ్ షో నిర్వహించారు. భారీ సంఖ్యలో బిఆర్ఎస్ కార్యకర్తలు ర్యాలీలో పాల్గొని ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా చేసిన అభివృద్ధిని, ఇప్పటి వరకు ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను చూసి తనకు ఓటు వేయాలని, తనకు ఓటు వేసి గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేయటంతో పాటు, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తానని హామి ఇచ్చారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# కెపిహెచ్‌బి కాలనీలో జోరుగా బండి రమేష్ ఎన్నికల ప్రచారం


ప్రచారంలో పాల్గొన్న బండి రమేష్

కూకట్‌పల్లి, నవంబర్ 19, ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని కెపిహెచ్‌బి కాలనీలో కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచార కార్యక్రమానికి పార్టీ నేతలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను బండి రమేష్ ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. పాదయాత్రతో పాటు ఓపెన్ టాప్‌జీప్‌లో ర్యాలీగా ఫోరంమాల్ 6వ ఫేస్ భగత్‌సింగ్ నగర్ ఫేస్ 2, సాయినగర్ మీదుగా సాగింది. ప్రచారంలో భాగంగా కూకట్‌పల్లి నియోజకవర్గం కో ఆర్డినేటర్ సత్యంశ్రీరంగం, సీనియర్ నాయకులు వెంకటేశ్వరరావు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు..** ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి బండి రమేష్ బేగంపేట్‌లో మాజీ ఎమ్మెల్యే ఆర్ఎం మనోహర్ సతీమణి సుజాత మనోహర్ ఆధ్వర్యంలో ఇందిరాగాంధి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అరి ్పంచారు. ఈ కార్యక్రమంలో బాలాజీ మనోహర్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ డాక్టర్ సత్యంశ్రీరంగం, డివిజన్ అధ్యక్షులు రమేష్, సీనియర్ నాయకులు బాలకృష్ణ, విశ్వేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


ఖానాపూర్ గ్రామంలో గ్రామ దేవత పోచమ్మతల్లి మూడో వార్షికోత్సవం సందర్భంగా భక్తితో బోనాలు సమర్పించేందుకు వెళ్తున్న మహిళలు, పుర ప్రముఖులు

# బిజెపి అధికారంలోకి వస్తే ప్రతి కుటుంబానికి 10లక్షల ఆరోగ్య భీమా : బిజెపి అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్


ప్రచారంలో ప్రజలకు అభివాదం చేస్తున్న కూన శ్రీశైలంగౌడ్


జీడిమెట్ల, నవంబర్ 19, ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని పలు బస్తీలు, కాలనీల నుండి పెద్ద ఎత్తున వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు శనివారం కుత్బుల్లాపూర్ బిజెపి అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్, బిజెపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్ మల్లారెడ్డి సమక్షంలో బిజెపిలో చేరగా, వారికి శ్రీశైలంగౌడ్ కమలం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవాడికి పట్టెడన్నం పెట్టని పార్టీ బిఆర్ఎస్ అయితే గత మూడేళ్ళుగా ఉచితంగా రేషన్ అందిస్తూ మరో 5ఏళ్ళు పొడిగించిన పార్టీ బిజెపి అని అన్నారు. కరోనా కాలంలో ఉచితంగా వ్యాక్సిన్లు అందించి దేశ ప్రజలందరినీ రక్షించిన పార్టీ బిజెపి అని అన్నారు. అవినీతిలో బిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్‌ను మించిపోయిందని, అభివృద్ధిలో బిజెపిని అందుకోవడం ఎవరివల్ల కాదన్నారు. ఎన్నికల్లో కమలం గుర్తుకు ఓటేసి తనను ఆశీర్వదించాలని ఓటర్లను కోరారు. ప్రతి కుటుంబానికి 10లక్షల ఆరోగ్య భీమాతో పాటు రూ.500కే గ్యాస్ సిలిండర్ అందిస్తామని తెలిపారు. వైయస్సార్ తెలంగాణ పార్టీ నుండి రమణారెడ్డి, వివిధ పార్టీల నుండి నాగన్న, నరేన్, నరేందర్, కార్తిక్, కిరణ్‌యాదవ్ టీమ్‌తో పాటు మరో 500మంది బిజెపిలో చేరారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి కొలను హనుమంత్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం


కొలన్ హానుమంత్‌రెడ్డికి కొంపల్లి వుడ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల మద్దతు

నిజాంపేట్, నవంబర్ 19, ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొలను హన్మంత్‌రెడ్డికి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతీరోజు నిజాంపేట్ మున్సిపల్ కార్పోరేషన్‌లో పాదయాత్ర చేస్తూ కార్యాలయాలు ఓపెన్ చేస్తూ కార్యకర్తల్లో చైతన్యం నింపుతూ ముందుకు సాగుతున్నారు. ఇందులో భాగంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పోరేషన్‌కి చెందిన 14వ డివిజన్‌లోని వెంకటరాయ నగర్ కాలనీ ఇంచార్జ్ మామిళ్ళపల్లి శ్రీనివాసరావు ఏర్పాటు చేసిన కార్యాలయాన్ని ఆదివారం శ్రీనివాస్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనమందం సమిష్టి కృషితో కాంగ్రెస్ గెలుపు కృషి చేయాలన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జర్నలిస్ట్ కాలనీ, పార్వతి విల్లాస్‌లో పాదయాత్ర చేస్తూ ప్రతి ఇంటికి కరపత్రాలను పంపిణీ చేసి, కాంగ్రెస్ పార్టీ హామీలను తెలియజేసి ప్రతి ఒక్కరూ కాంగ్రెస్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు ఇందిరా, 14వ డివిజన్ ఇంచార్జ్ మామిళ్ళపల్లి శ్రీనివాసులు, వర్మరాజ్, మందూరి పరమేష్, లక్ష్మారెడ్డి, తెలంగుదేశం పార్టీ నాయకులు దామా రామారావు, కొమ్మి చిరంజీవి, సుబ్బారావు, సిహెచ్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గ్యారెంటీలతో ప్రజలను మోసం చేయాలని చూస్తున్న కాంగ్రెస్ పార్టీలకు కుత్బుల్లాపూర్‌లో నూకలు చెల్లవు : ఎమ్మెల్యే వివేకానంద



కొంపల్లి, నవంబర్ 19, ప్రభాతవార్త : ఎన్నికల ప్రచారంలో భాగంగా కొంపల్లి చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్ ఆధ్వర్యంలో బిజెపికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు దాదాపు 50మంది ఆదివారం ఎమ్మెల్యే కెపి వివేకానంద సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. గత తొమ్మిదేళ్ళ కాలంలో నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశామన్నారు. రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామన్నారు. అభివృద్ధిని మరిచి మత విద్వేశాలను రెచ్చగొడుతూ పగటివేషగాళ్ళలా జనాలలో తిరిగే నాయకుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న బిఆర్ఎస్ పార్టీని ప్రజలు నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో మూడవ నెంబర్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో హ్యాట్రిక్ విజయం అందించే విధంగా పార్టీలో నూతనంగా చేరిన నాయకులు, కార్యకర్తలు పనిచేయాలన్నారు. బిఆర్ఎస్ పార్టీలో చేరినవారు వినోద్, శ్రీను, మణికంఠ, సత్తిపండు, కార్తిక్, నవీన్, హేమంత్, వంశీ, వెంకటేష్, తేజ, నరేష్, దుర్గాప్రసాద్, శ్రీను, ప్రతాప్, రవిలు చేరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, కొంపల్లి మున్సిపాలిటీ ఎన్నికల ఇంచార్జీ దూదిమెట్ల సోమేష్‌యాదవ్, కౌన్సిలర్లు సన్న రవియాదవ్, శిరీష ప్రవీణ్‌రావు, సీనియర్ నాయకులు నరసింహారాజు, లక్ష్మణ్‌గౌడ్, ప్రవీణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ జండా రాష్ట్రానికి అండ..

**గడప గడపకు ప్రచారంలో డిప్యూటి మేయర్, కార్పోరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్**

నిజాంపేట్, నవంబర్ 19, ప్రభాతవార్త : కుత్బు ల్లాపూర్ నియో జకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే కెపి వివేకానందకు మద్దతుగా ఆదివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో రెడ్డిస్ ఎవెన్యూ కాలనీలో నిజాంపేట్ 7వ డివిజన్ కార్పోరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్ గడప గడపకు కాలనీ వాసులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతీ కాలనీల సంక్షేమ అభివృద్ధికి ఎమ్మెల్యే కెపి వివేకానంద ఎంతగానో తోడ్పాటునందిస్తున్నారని అన్నారు. మరోసారి కూడా కారు గుర్తుకు ఓటు వేసి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆవుల జగన్‌యాదవ్, సురేష్ యాదవ్, నాయకులు దశరథ్, తల్లారి సాయి కాలనీ యువ నాయకులు ఆనంద్‌రెడ్డి, రెడ్డీస్ ఎవెన్యూ అధ్యక్షుడు గురునాథ్, సత్యనారాయణ, మురళి, ప్రకాష్, నాగలక్ష్మి, పద్మ, శిరీష తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల తిరుపతి దేవస్థానం లోకల్ అడ్వైజరీ కమిటీ సభ్యునిగా రంగు వెంకటేష్ గౌడ్

పేట్ బషీరాబాద్, నవంబర్ 19, ప్రభాతవార్త : తిరుమతి తిరుపతి దేవస్థానం లోకల్ అడ్వైజరీ కమిటీ (ఎల్ఏసి) సభ్యునిగా జర్నలిస్టు రంగు వెంకటేష్ గౌడ్ ఎన్నికయ్యారు. అడ్వైజరీ కమిటీ చైర్మన్ రవి ప్రసాద్ వెంకటేష్‌గౌడ్‌కు ఉత్తర్వుల కాపిని అందజేశారు. సనాతన ధర్మం కోసం, టిటిడి తెలంగాణ రాష్ట్రంలో చేపట్టే ప్రతీ కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా ముందుకు సాగుతానని వెంకటేష్‌గౌడ్ తెలిపారు. జూబ్లీహిల్స్ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం జరిగిన సర్వసభ్య సమావేశంలో వైకుంఠ ఏకాదశి పర్వదినంపై చర్చించారు. అనంతరం నూతనంగా లోకల్ అడ్వైజరీ కమిటీ సభ్యులుగా ఎన్నికైన పలువురికి రవి ప్రసాద్ చేతుల మీదుగా వారికి నియామక పత్రాలు అందజేశారు.

**సేవా కార్యక్రమాల్లో ముందుంటా..** గత 22 సంవత్సరాలుగా జర్నలిస్టుగా వివిధ పత్రికల్లో పని చేస్తూవస్తున్న రంగు వెంకటేష్‌గౌడ్ ఎల్ఏసి సభ్యునిగా నియమించడంపై పలువురు జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు. పలు సేవా కార్యక్రమాలు చేపడుతూవస్తున్న వెంకటేష్‌గౌడ్‌కు తిరుమల తిరుపతి దేవస్థానం లోకల్ అడ్వైజర్ కమిటీలో స్థానం కల్పించడం విశేషం.

# ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనను ప్రజలు కోరుకుంటున్నారు: బిఆర్ఎస్ అభ్యర్థి అరెకపూడి గాంధీ

**అరెకపూడి గాంధీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌లో భారీగా చేరికలు**


ఉత్తర భారతీయుల ఛాట్ పూజలో పాల్గొని పూజలు చేస్తున్న అరెకపూడి గాంధీ

సైబరాబాద్ ప్రతినిధి, నవంబరు 19 ప్రభాతవార్త : తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనను నేడు ప్రతివర్గం ప్రజలు కోరుకుంటున్నారని, బిఆర్ఎస్ పార్టీ పనితీరుకు ఆకర్షితులై నేడు ఎంతో మంది పార్టీలో చేరుతున్నారని శేరిలింగంపల్లి బిఆర్ఎస్ అభ్యర్థి ఆరెకపూడి గాంధీ అన్నారు. హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలో నిర్వహించిన కార్యక్రమంలో స్థానికంగా ఉన్న బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు చెందిన దాదాపు 100మంది బిఆర్ఎస్ పార్టీలో చేరగా, పార్టీలో చేరిన వారిని గులాబి కండువాలతో అరెకపూడి గాంధీ ఆహ్వానించారు. హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని నాగార్జున హోమ్స్ వాసులతో కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావుతో కలిసి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఆల్విన్ కాలనీ పరిధిలోని బిఆర్ఎస్ నాయకులు జాన్ ఆధ్వర్యంలో దాదాపు 200మంది బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరగా, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్‌తో కలిసి అరెకపూడి గాంధీ వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో నిర్వహించిన గ్యార్వీ షరీఫ్ ముబారక్ ఉత్సవాల్లో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్‌తో కలిసి గాంధీ పాల్గొన్నారు. మియాపూర్ కల్వరీ టెంపుల్‌లో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో మంత్రి కెటిఆర్, ఎమ్మెల్సీ నవీన్‌రావు, కూకట్‌పల్లి అభ్యర్థి క్రిష్ణారావులతో కలిసి అరెకపూడి గాంధీ పాల్గొన్నారు. ఉత్తర భారతీయులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఛాట్ పూజను నల్లగండ్ల చెరువు కట్టపై నిర్వహించగా, ఆరెకపూడి గాంధీ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పలు కాలనీల్లో పర్యటించిన గాంధీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్, ఐటి శాఖమంత్రి కెటిఆర్‌ల సహకారంతో అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


వరి పంట కోస్తున్న యంత్రం

## మండలంలో ప్రారంభమైన వరి కోతలు

**జిల్లెడు చౌదరిగూడ, నవంబర్ 19,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఆయా గ్రామాల్లో వరి పంటలు కోతలు ప్రారంభమైయాయి. మండలంలో అన్ని గ్రామాల్లో ప్రజలు ఎక్కువ శాతం వ్యవసాయంపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. ప్రస్తుత వర్షాకాలంలో వేసిన వరి పంటలు చేతికి రావడంతో కోతల పనులు మొదలు పెట్టారు. అయితే వరి కోత యంత్రాలు ఉండడం వల్లన సులువుగా వరి పంటలు కోసుకుంటున్నారు. వరి కోత యంత్రాలతో గంటకు మూడు వేలు చెల్లిస్తున్నట్లు రైతులు చెబుతున్నారు. యంత్రాల సహాయంతో కొన్ని గంటల వ్యవదిలో ధాన్యాన్ని తీస్తున్నట్లు రైతులు అంటున్నారు. ప్రస్తుతం ఉదయం సమయంలో చలి తీవ్రత ఎక్కువగా ఉండడం వల్లన మధ్యహ్నం సమయంలో వరి పంటులు కోసే పనులు చేసుకుంటున్నటున్ల రైతులు పెర్కొన్నారు. యంత్రాల సహాయంతో సులువుగా వరి దాన్యాన్ని తీస్తున్నట్లు పెర్కొన్నారు. వరి పంటకు ప్రభుత్వాలు మద్దతు ధరి కల్పిస్తే భాగుంటుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## కాంగ్రెస్‌తోనే సంక్షేమ రాజ్యం సాధ్యం

### మ్మురంగా సాగుతున్న కాంగ్రెస్ ఇంటింట ప్రచారం


బంట్వారంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న కార్యకర్తలు

**బంట్వారం,నవంబరు 19, (ప్రభాతవార్త) :** కాంగ్రెస్‌తోనె సంక్షేమ రాజ్యం సాద్యమని కాంగ్రెస్ పార్టీ నాయకులు అలంపల్లి శ్రీనివాస్, వెంకటేషం, ప్రభాకర్, నర్సిములు, శ్రీకాంత్, విద్యసాగర్ తదితరులు పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంతో పాటు వివిద గ్రామాల్లో కాంగ్రెస్ ద్వితియ స్థాయి నాయకుల ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగించారు. మండల కేంద్రంలో స్థానిక నాయకులు ఇంటింటికి వెళ్ళి, పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలైన మహిళలకు రూ 2500లు, బస్సులో ఉచిత ప్రయాణం, ఫించన్‌లు రూ 4000 లకు పెంపు, ప్రజలకు వివరించి తెలియజేశారు. రాన ున్న ఎన్నికలో కాంగ్రెస్ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. దీంతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఇంటికి 6, గ్యారంటీ పథకాలతో పాటు అనేక సంక్షేమ కార్యక్రమాల ు అందిస్తుందని చెప్పారు. త్వరలో తమ ప్రభుత్వం రాబోతుందని రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక ప్రతి నిరుపేదలన ు గుర్తించి, వారికి సంక్షేమ పథకాల ు అందించడం జరుగుతుందన్నారు. రూ 15వే లు, రేషన్ షాపులో 8 కిలోల చొప్పున సన్న బియ్యం, గృహలక్ష్మి కింద రూ. 2,500, ఆర్టీసీబస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం, ప్రతి గృహిణిలకు రూ 500 కే గ్యాస్ సిలిండరు అందిస్తామని గ్యారెంటీ పథకాల ు సూచించారు. ఇదే కాక గృహ అవసరాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, రైతులకు నాణ్యమైన విద్యుత్ అందిస్తారని చెప్పారు.

## మళ్లీ పెద్దాయనే విజయం సాధిస్తారు


### నందిగామ బీఆర్ఎస్ నేతల ధీమా


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

**నందిగామ,నవంబరు 19, (ప్రభాతవార్త)** ప్రత్యేక తెలంగాణ స్వరాష్ట్ర ఏర్పాటుకోసం జరిగిన ఉద్యమంలో ఆది నుంచి స్వరాష్ట్రకళ నెరవేర్చేంతవరకు ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో ఉన్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ పదేళ్ల కాలంలో చేసిన అభివృద్ధి పనులు ఆయనను మళ్లీ మూడోసారి గెలిపిస్తాయని నందిగామ మండల కేంద్రం బీఆర్ఎస్ సినీయర్ నేత మాజీ ఉపసర్పంచ్ జిల్లెల జనార్దన్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో పిట్టెలగూడంలో మాట్లాడా రు. మృదుస్వభావి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే అంజయ్యయాదవ్‌కు జనం ఊరురా నీరాజనా లు పలుకుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అడ్రస్‌లేని పథకాలని వారంటీలేని పథకాలను జనం నమ్మె పరిస్థిలేదన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాల స్ఫూర్తి ప్రధాత సీఎం కేసీఆర్ కారణజన్ముడని, బీఆర్ఎస్ పార్టీ గెలుపునకు దఅభివృద్ధి-సంక్షమ పథకాలే శ్రీరామరక్ష అన్నారు. సమావేశంలో బీఆర్ఎస్‌నాయకులు తాండ్ర గోపాల్‌రెడ్డి, అడ్వకేట్ విక్రం శర్మలున్నారు.

## 26 మంది విద్యార్థులకు ఉపకార వేతనాలు

**శంకర్‌పల్లి, నవంబర్ 19 ప్రభాతవార్త:** షిరిడీ సాయి సేవా దళ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ బడుల్లో చదువుకుని గత మార్చి నెలలో నిర్వహించిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో అత్యధిక గ్రేడ్లు సాధించి ఉన్నత ప్రతిభ కనబర్చిన 26 మంది పేద విద్యార్థులకు ఒక్కొక్కరికి మూడు వేల రూపాయల చొప్పున మొత్తం డబ్బై ఎనిమిది వేలు శ్రీ సాయి ఉపకార వేతనాలను ఆదివారం అందించారు. ఈ సందర్భంగా శ్రీశైలం సాయిదాసు ఆధ్యాత్మిక ప్రవచనాలను చేసిన అనంతరం శ్రీ షిరిడీ సాయి సేవదళ్ వ్యవస్థాపకుడు కల్ల రత్నాజీ, సామాజిక కార్యకర్త, ఉపాధ్యాయుడు మర్పల్లి అశోక్ మాట్లాడుతూ ప్రభుత్వ బడులలో చదువుకుంటున్న విద్యార్థులందరిలో మంచి మేధాశక్తి దాగి ఉంటుందని అన్నారు. ప్రతి విద్యార్థిలో ఒక టాలెంట్ ఉంటుందని, ఆ ప్రకారం వారికి ఇష్టమైన రంగాన్ని ఎంచుకుని విద్యను కొనసాగించినట్లయితే భవిష్యత్తులో వారికి అదే మంచి జీవితాన్ని ప్రసాదిస్తుందని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం కార్తీక వనభోజన కార్యక్రమాన్ని చేపట్టారు. షిరిడీ సాయి సేవాదళ్ కో ఆర్డినేటర్స్, సభ్యులు సత్యనారాయణ, ఉమామహేశ్వరరావు, చంద్రశేఖర్, సుబ్రహ్మణ్యం, చక్రధర్, ఏమని శ్రీనివాస్, చైతన్య రెడ్డి, లింగమయ్య, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.


ప్రతిభ కనబర్చిన పేద విద్యార్థులకు షిరిడీ సాయి సేవా దళ్ ఆధ్వర్యంలో ఉపకార వేతనాల పంపిణీ

# అర్థాంతరంగా నిలిచిపోయిన రైల్వే అంతర్గత బ్రిడ్జి

### మూడేళ్లుగా ఇబ్బందుల్లో ప్రజలు.. పట్టించుకోని ప్రజా ప్రతినిధులు

### మేడ్చల్ పట్టణ ప్రజలతో పాటు పది గ్రామాల ప్రజలకు తప్పని ఇబ్బందులు


అర్ధాంతరంగా ఆగిపోయిన మేడ్చల్ రైల్వే అంతర్గత బ్రిడ్జి

**మేడ్చల్, నవంబర్ 19. ప్రభాతవార్త :** మేడ్చల్ నాయకుల, ప్రజా ప్రతినిదుల అలసత్య వైఖరి, నిర్లక్ష్యం కారణంగా రైల్వే బ్రిడ్జి నిర్మాణ పనులు మధ్యలోనె ఆగిపోవడంతో సామాన్య ప్రజానీకం తమ గమ్య స్థానం చేరుకోవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు నానా తంటాలు పడాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రజల సమస్యల పరిష్కారం కొరకు తాము ఎన్నో చేస్తున్నామనె గొప్పలు చెప్పుకునే నాయకులు చిన్న అండర్ గ్రౌండ్ బ్రిడ్జి నిర్మాణం కోసం ఒకరి మీద ఒకరు తోసుకుంటూ మూడు సంవత్సరాల కాలం గడిపేశారు. మేడ్చల్ పట్టణంలో గల రైల్వే గేట్ నుండి సమీప గ్రామాలైన గిర్మాపూర్, రాయిలాపూర్, శ్రీరంగవరం, బండమాదారం, నాగులూర్, రైల్వే కాలనీ, బర్మాజీగూడ, లింగాపూర్, డబిల్‌పూర్ గ్రామాలతో పాటు తదితర గ్రామాలు. పట్టణంలో రైల్వే గెలు వెలుపల గల కాలనీలకు నిత్యం ప్రజలు వెళ్లాల్సి ఉంటుంది. కాగా ఈ గా్రమాలకు రాకపోకలు సాగించేందుకు గాను రైల్వే ట్రాక్‌పై గేటు ఉండటంతో ఇక్కడి నుండే వెళ్లాల్సి వస్తుంది. కాగా రైలు వెల్లే సమయంలో గేటు పడుతుండటంతో ఈ గ్రామాలకు వేళ్లే ప్రజలకు గతంలో తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. ఈ పరిస్థితుల దృష్ట్యా ఇక్కడ (రైల్వే గేట్ వద్ద) అండర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని కొంతమంది నాయకుల విజ్ఞప్తితో సర్వే జరిపిన రైల్వే అధికారులు మూడు సంవత్సరాల క్రితం బ్రిడ్జి ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఇంత వరకు బాగానె ఉన్నప్పటికిని రైల్వే అధికారుల అలసత్యంతో నత్తనడక పనులతోనె కాకుండ మేడ్చల్ మున్సిపాలిటి అనుసందానంతో చేసే మరి కొన్ని పనులకు సక్రమ నిధులు కేటాయించకపోవడంతో బ్రిడ్జి నిర్మాణ పనులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అనే చందంగా మూడు సంవత్సరాల నుండి మందకొడిగా పనులు సాగుతున్నాయి. కేవలం సంవత్సరం లోపె పూర్తి కావాల్సిన పనులు అర్థాంతరంగా నిలిచిపో వడంతో ఆయా గ్రామాలకు వెళ్లాల్సిన ప్రయాణికుల ఇబ్బందులు చెప్పనలివిగా మారిపోయాయి. ముఖ్యంగా ఈ బ్రిడ్జి ఏర్పాటుకు గాను కేంద్ర ప్రభుత్వ రైల్వే నిధులు ముందుగానే కేటాయించినప్ప టికిని మొదట్లో రైల్వే గేటును మూసి వేసి ఆరు నెలల తర్వాత పనులు ప్రారంభమైయ్యాయి, కాగా రైల్వే గేట్ వద్ద నిర్మాణ పనులకు అడ్డంకిగా ఉన్న మిషన్ భగీరథ పైప్ లైన్‌ను పక్కకు మార్చడానికి రాష్ట్ర ప్రభుత్వ మిషన్ భగీరథ లేదా మున్సిపల్ నిధుల ద్వారా అమలు చేయాల్సి ఉండగా సంబందిత అధికారులు, నాయకులు తమకు సంబంధం లేదనే చందంగా తాత్సారం వహించారు. బిడ్జి నిర్మాణం కోసం రైల్వే గేటును మూసి వేసిన అధికారులు ప్రత్యాన్మాయ దారి ఏర్పాటు చేయకపోవడంతో సమీప గ్రామాలకు వెళ్లాల్సిన ప్రజలు ప్రతినిత్యం గమ్యానికి చేరుకోవడానికి ఏడెనిమిది కిలో మీటర్లు అదనంగా ప్రయాణం కొనసాగించాల్సిన అవసరం ఏర్పడింది. దీంతో ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగులు, అనారోగ్యానికి గురైన వారు, అత్యవసరంలో వెళ్లే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ విషయమై స్థానిక సామాన్య ప్రజలు ఎన్నిసార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికినీ పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. ఇంతే కాకుండ ఈ సమస్య విషయంలో ఇది కేంద్ర ప్రభుత్వానికి చెందిందని ఒకరు, రాష్ట్ర ప్రభుత్వానికి చెందిందని మరొకరు, మున్సిపాలిటీ తలుచుకుంటే అయిపోతుందని మరి కొందరు అంటుండగా, కేంద్ర ప్రభుత్వంలో బీజేపీ ఉండగా, స్థానికంగా ఉన్న కాంగ్రెస్ ఏంపీ నిధులు తీసుకు రావాలని మరొకరూ ఇలా ఒకరిపై ఒకరు దమ్మెత్తి పోసుకుంటూప్రజలను మాత్రం తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఈ బ్రిడ్జ్ నిర్మాణ పనులు ప్రారంభమైన నాటి నుండి రైల్వే ట్రాక్‌కు అటు వైపు యాభై మీటర్ల దూరంలో ఉన్న కాలనీలకు కారులో వెళ్లాలంటే పది కిలో మీటర్లు తిరిగి వెళ్లాల్సి వస్తుంది. ఇక ద్విచక్ర వాహన దారులు మాత్రం ప్రభుత్వ ఆస్పత్రి సమీపంలో వర్షం నీరు పోవడానికి ఉన్న చిన్నపాటి బ్రిడ్జి కుండా వెళ్లాల్సి వస్తుంది. అక్కడ కూడ ఉదయం, సాయంత్రం వేళల్లో పాఠశాలలకు వెళ్లే సమయంలో విద్యార్థులకు, ఉద్యోగస్తులకు ట్రాఫిక్ సమస్య ఏర్పడి సమయానికి వెళ్లలేని స్థితి నెలకొంది. అంతే కాకుండా అక్కడ ప్రతినిత్యం ఎదో ఒక సమయంలో ద్విచక్ర వాహనదారులకు గొడవలు జరుగు తూనె ఉన్నాయి, ఇదిలా ఉండగా అందులో నుండే ఆయా గ్రామాలకు వెళ్లే ఆటోలతో ట్రాఫిక్‌కు అంతరాయం గుర్తై మరింత ఇబ్బంది కరంగా మారిందని స్థానిక మహిళలు, విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నా రు. ఆటోలు మాదిరిగా కొంతమంది కార్లను అందులో నుండి తీసుకెళ్లడంతో మధ్యలో ఇరుక్కుపోయిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ తంతు ఇలా జరుగుతూనే ఉన్నా స్థానిక ఎమ్మెల్యే అయిన మంత్రి మల్లారెడ్డి దృష్టికి, అటు ఎంపీ రైవంత్‌రెడ్డి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లినా, ఇటు బీజేపీ నాయకులకు చెప్పినా ఫలిత మేమి లేదని సామాన్య ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటి మంత్రి మల్లారెడ్డి గతంలో ఎంపీగా ఉన్నప్పుడు మేడ్చల్‌లో ఈ బ్రిడ్జ్ ఏర్పాటు కోసం అప్పట్లో కృషి చేశారు. అప్పట్లో ఈ బ్రిడ్జ్ ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్‌కు చెందిన అప్పటి ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి వర్గ నాయకులు, అప్పటి ఎంపీ మల్లారెడ్డిని కోరగా సుధీర్‌రెడ్డి వర్గాన్ని తనవైపు మళ్లించుకోవాలనె ఉద్దేశ్యంతో బ్రిడ్జ్ ఏర్పాటు కోసం ఆయన కేంద్ర రైల్వే మంత్రితో సైతం మాట్లాడి తీవ్ర కృషి సల్పాడు. కాని మల్లారెడ్డి ఎమ్మెల్యే అయిన తర్వాత ఆయనే ఈ బ్రిడ్జ్‌పై ఆసక్తి కనబర్చకపోవడం శోచనీయమని పలువురు ఆరోపిస్తున్నారు. మేడ్చల్ మున్సిపల్ పరిధి గిర్మాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మున్సిపల్ వర్కింగ్ ప్రసిడెంట్ మాదవరెడ్డి సంవత్సరంన్నర క్రితం గుండె పోటు రావడంతో అత్యవసరం ఆసుపత్రికి తీసుకెళ్లాల్సి ఉండగా బ్రిడ్జ్ అడ్డంకితో అతనిని చుట్టూ తిరిగి తీసుకెళ్లడంతో మార్గ మద్యలోనె ప్రాణాలు వదిలాడు. కొంతమంది గర్భిణీలు మార్గమద్య లోనె ప్రసిద్ధి కావడంతో నానా అవస్థలు పడ్డ పరిస్థితులు కూడ ఉన్నాయి. అనారోగ్యానికి గురైన పసి పిల్లలను అత్యవసర సమయంలో పట్టణంలోని ఆస్పత్రికి తీసుకెళ్లలేక అవస్థలు పడుతున్నారు. బ్రిడ్జ్ నిర్మాణం కోసం గుంత తీసి వదిలివేయడంతో పక్కన ఉన్న ఇండ్లకు ముప్పు ఏర్పడిందని స్థానిక ఇండ్ల నివాసులు గగ్గోలు పెడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టిం చుకుని పనులను వెంటనే పునఃప్రారంభించి వేగవంతంగా పూర్తి చేయాలని కోరుతున్నారు.

### బ్రిడ్జ్ నిర్మాణం వెంటనే చేపట్టాలి

రైల్వే బ్రిడ్జ్ నిర్మాణ పనులు చేయిస్తేనే తమ గ్రామానికి ఓటు అడగటానికి రావాలని గిర్మాపూర్ గ్రామ ప్రజలు తీర్మాణం చేసుకున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు అడగదానికి వస్తున్న నేతలు బ్రిడ్జ్ నిర్మాణం చేయాలని లేని ఎడలు మేము ఓటు వేయమని సోషల్ మీడియాలో ఆ గ్రామ ప్రజలు ప్రచారం చేస్తున్నారు. మేడ్చల్ మున్సిపాలిటీలో భాగమైన తమ గ్రామం రైల్వే గేటుకు వెలుపల ఉండటంతో తమ గోడును పట్టించుకోని నాయకులే కరువయ్యారని, తమను నిరార్థకంగా వదిలివేశారని ఆ గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


రైల్వే బ్రిడ్జ్ నిర్మాణం కోసం తవ్వి వదిలివేసిన గుంత


శంకర్‌పల్లి మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ అభ్యర్థి భీమ్ భరత్

## చేవెళ్లలో కొనసాగుతున్న హస్తం హవా

**శంకర్‌పల్లి, నవంబర్ 19 ప్రభాతవార్త:** తెలంగాణలో దొరల పాలన, చేవెళ్లలో ఎమ్మెల్యే యాదయ్య కుటుంబ పాలనకు చరమగీతం పాడుతామని కాంగ్రెస్ అభ్యర్థి భీమ్ భరత్ అన్నారు. ఆదివారం శంకర్‌పల్లి మున్సిపాలిటీలో యువజన కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ అభ్యర్థి భీమ్ భరత్‌కు పూలమాలతో ఘన స్వాగతం పలికారు. ఆయన శంకర్‌పల్లి మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా భీమ్ భరత్ మాట్లాడుతూ కాంగ్రెస్ అందిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చి చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సెక్రటరీ ఉదయ మోహన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు జనార్థన్‌రెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షుడు ప్రకాష్ గుప్తా, నాయకులు మైసయ్య, రాజు గౌడ్, రవీందర్‌రెడ్డి, సిద్ధిక్, సమీ, కడగారి రాజశేఖర్‌రెడ్డి, మహేష్ రెడ్డి, శశికాంత్, ప్రశాంత్ కుమార్, శ్రీకాంత్ ముదిరాజ్, కిషోర్, ఎజాస్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారం చేపట్టడం ఖాయం

**షాబాద్, నవంబర్ 19, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారం చేపట్టడం ఖాయమని షాబాద్ జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి అన్నారు. షాబాద్ మండల కేంద్రంతో పాటు రుద్రారం గ్రామానికి చెందిన ఆయా పార్టీలకు చెందిన నాయకులు జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... దేశంలో ఏ రాష్ట్రంలో కూడా జరగని అభివృద్ధి తొమ్మిదిన్నర ఏళ్లలో సీఎం కేసీఆర్ చేశారన్నారు. దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తుందన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ గెలుపు దేశ రాజకీయాల్లో ఒక మలుపుగా ఉండబోతుందన్నారు. చేవెళ్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య ఎటువంటి తగాదాల జోలికి వెళ్లకుండా మచ్చలేని నాయకుడిగా పేరు తెచు ్చకున్నాడన్నారు. బీఆర ఎస్ పార్టీ చేస్తున్న సంక్షేమాభివృద్ధి పథకాలకు ఆకర్శితులై ఇతర పార్టీలకు చెందిన కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలోకి వస్తున్నారన్నారు. యాదన్న ఎమ్మెల్యేగా 3వ సారి గెలవడం ఖాయమన్నారు. మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ సహాకారంతో చందన్‌వెళ్లి, సీతారాంపూర్ ఇండస్ట్రీయల్ పార్కులు ఏర్పాటు చేసి ఈ ప్రాంతవాసులకు ఉపాధి అవకాశాలు కల్పించారన్నారు. నిస్వార్థ నాయకుడు అభివృద్ధి మాంత్రికుడు కాలె యాదయ్యకు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు సూచించారు. ఈకార్యక్రమంలో యాదిరెడ్డి, సంజీవరెడ్డి, శ్రీనివాస్, సత్యనారాయణ, బాల్‌రాజ్, నర్సింలు తదితరులు ఉన్నారు.


ఛట్ పూజలో పాల్గొన్న నాయకులు

## అంగరంగ వైభవంగా ఛట్ పూజ సంబరాలు

**కొత్తూర్, నవంబర్ 19, ప్రభాతవార్త :**

చట్ పూజ సందర్భంగా కొత్తూర్ పురపాలికలో ఆదివారం 6వ వార్డు మందోనుబాయ్ మైసమ్మ వద్ద చట్‌పూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ తనయుడు మురళియాదవ్, మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్యదేవేందర్‌యాదవ్, కాలనీవాసులతో కలిసి పాలొ ్గని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... కొత్తూర్ మినీ ఇండియాగా పేరొందిన సిటీ పురపాలికలో ఇండస్ట్రీ పరంగా అన్ని రాష్ట్రాల వారు ఇక్కడ సెటిల్ కావడంతో ప్రతి సంవత్సరం చెట్‌పూజ ఘనంగా నిర్వహిస్తుంటారు. అందులో భాగంగా ఈసంవత్సరం కూడా వివిధ రాష్ట్రాల వారు చట్‌పూజ మనదేశంలో ప్రధానంగా బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలవారు జరుపుకునే పండుగ, చట్ పూజను ప్రధానంగా నలుగు రోజులు జరుపుకుంటారు. మొదటిరోజును నహాయ్ ఖాయ్, రెండవరోజును ఖర్నా, 3వ రోజును పెహలా ఆర్ఘ్య, 4వ రోజు పార్నాగా జరుపుకుంటారు. చట్‌పూ జ చేసేవారు అత్యంత నిష్టగా నహాయ్‌ఖాయ్ ఆచరిస్తారు. ప్రపంచంలోని అత్యంత పర్యావరణ అనుకూలమైన మతపరమైన పండుగల్లో చట్ పండుగ ఒకటి అని పర్యావరణ వేత్తలు అన్నారు. భక్తులందరూ ఒకే విధమైన ప్రసాదం, నైవేద్యాలను సిద్ధం చేస్తారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ రాజేందర్‌గౌడ్,కౌన్సిలర్ మాదారం నరసింహగౌడ్, కోస్గి శ్రీనివాస్, సోమ్లానాయక్, జె.శ్రీనివాస్‌గౌడ్, ఆంజనేయులు గౌడ్, శ్రీనివాస్‌చారి, రవినాయక్, బండి శ్రావణ్, బాలు, నరసింహగౌడ్,సిటీకేబుల్ వెంకటేష్, రా ంప్రసాద్‌యాదవ్, రాధాయాదవ్, ఉపేందర్‌సింగ్, రాజుసింగ్, ముఖేష్ యాదవ్, పోలీస్ యాదవ్, శ్రీచందర్‌యాదవ్, మితిలేస్‌సింగ్, బండి సాయి, కాలనీవాసులు తదితరులు ఉన్నారు.


ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్‌ను పెద్ద స్క్రీన్‌పై వీక్షించేందుకు ఏర్పాట్లు చేసిన అసోసియేషన్ అధ్యక్షుడు హరిప్రసాద్‌రావు

## సంస్కృతిటౌన్‌షిప్‌లో ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్ వీక్షణకు పెద్ద స్క్రీన్ ఏర్పాటు

**ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 19, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ సంస్కతి టౌన్‌షిప్‌లో ప్రపంచ కప్ ఫైనల్‌లో భారత్ ఆస్ట్రేలియా జట్ల మధ్య ఆదివారం జరిగిన క్రికెట్ మ్యాచ్‌ను పెద్ద స్క్రీన్‌పై తిలకించారు. కాలనీవాసులు క్రికెట్ మ్యాచ్‌ను పెద్ద స్క్రీన్‌పై తిలకించే విధంగా కాలనీ అసోసియేషన్ సభ్యులు ఏర్పాట్లు చేశారు. కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు బి. హరిప్రసాద్‌రావు ఆధ్వర్యంలో టౌన్‌షిప్‌లోని కళా వేదికలో పెద్ద స్క్రీన్‌ను ఏర్పాటు చేశారు. క్రికెట్ ప్రేమికులు కూర్చునే విధంగా సీట్లను ఏర్పాటు చేశారు. ముక్కుమ్మడిగా కలిసి క్రికెట్‌ను వీక్షించేందుకు పెద్ద స్క్రీన్‌తో పాటు తిను బండారాల స్టాళ్లను ఏర్పాటు చేసినట్లు స్థానిక కౌన్సిలర్ అసోసియేషన్ అధ్యక్షుడు బి. హరిప్రసాద్‌రావు తెలిపారు.

## ఎస్టీయూటీఎస్ మండల నూతన కమిటీ ఎన్నిక

**షాద్‌నగర్, నవంబర్ 19, (ప్రభాతవార్త) :** షాద్‌నగర్ పట్టణ పరిధిలో ఎస్టీయూటీఎస్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పాండురంగారెడ్డి, జిల్లాప్రధాన కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ తదితులు హాజరై విద్యావ్యవస్థలో నెలకొన్న సమస్యలపై చర్చించారు. రాష్ట్రంలో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న బదిలీలు, పదోన్నతులై ఎట్టకేలకు ప్రభుత్వం ఫిబ్రవరిలో నిర్ణయం తీసుకున్నప్పటికీ అనేక కారణాల వల్ల కోర్టు పాలై సెప్టెంబర్ వరకు వాయిదాలు పడుతూ చివరికీ మల్టీజోన్ -2లో కొంత వరకు మన జోన్‌లో కేవలం గెజిటెడ్ ఉపాధ్యాయుల బదిలీల వరకు జరిగిందని, మళ్లీ కోర్టు ద్వారా స్టే రావడంతో ఆ ప్రక్రియ ఆగిపోయిందని అందరికీ తెలిసిందేనని, కనీసం ఎన్నికలు పూర్తి అయిన తర్వాతైనా విద్య వ్యవస్థలో నెలకొన్న సమస్యలను తీర్చాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం షాద్‌నగర్ నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల శాఖ అధ్యక్షుడిగా ఎన్. నారాయణ, ప్రధాన కార్యదర్శిగా సతీష్, జిల్లా కౌన్సిలర్‌గా శంకర్ మాతంగి తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎస్టీయూటీఎస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తాండూరులో కాంగ్రెస్ జోష్ .!

### గ్యారెంటీ పథకాలపై ఇంటింటికి ప్రచారం


కాంగ్రెస్ పథకాలను వివరిస్తున్న సోమశేఖర్

**తాండూరు, నవంబరు 19, ప్రభాతవార్త :** తాండూరులో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల్లో జోష్ పెరిగిపోతుంది. కాంగ్రెస్ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలపై ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరం చేశారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని, కాంగ్రెస్ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలతో వచ్చే ఎన్నికల్లో ఘన విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం తాండూరు మున్సిపల్ పరిధిలోని 34వ వార్డులో వార్డు కౌన్సిలర్, తెలంగాణ జన సమితి మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ సోమశేఖర్ ఆద్వర్యంలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. కాంగ్రెస్ అభ్యర్థి మనోహార్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి మనోహార్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసమితి నాయకులు సందీప్, గౌరీ, జగదీష్, వెంకటేష్, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

# మూడేళ్లయినా నిర్మాణానికి నోచుకోని మినీ ఫంక్షన్ హాలు

### గ్రామానికి ఇచ్చిన ఒక్క హామీని నేరవేర్చలేదని గ్రామస్తుల అసహనం

**ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 19, ప్రభాత వార్త:** మండలంలోని అంకుశాపూర్ గ్రామంలో మినీ ఫంక్షన్ హాలు నిర్మాణా పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. మంత్రి మల్లారెడ్డి చేత మినీ ఫంక్షన్ హాలు నిర్మాణానికి శంకుస్థాపన చేసి మూడేళ్లకుపైగా అయింది. గ్రామానికి ఇచ్చిన ఒక్క హామీనైనా నేరవేర్చడంలో బీఆర్ఎస్ అభ్యర్థి మల్లారెడ్డి విఫలమయ్యాడని గ్రామస్తులు వాపోతున్నారు. ఘట్‌కేసర్ మండలం అంకుశాపూర్ గ్రామంలోని దళిత బస్తీలో మినీ ఫంక్షన్ హాలు నిర్మాణానికి మంత్రి మల్లారెడ్డి మూడేళ్ల కిందట శంకుస్థాపన చేశాడు. మినీ ఫంక్షన్ నిర్మాణానికి గ్రామ పంచాయతీలో ఐదు లక్షలు ఇస్తామని తీర్మాణం చేసి నిధుల మంజూరిని పంచాయతీ పాలకవర్గం విస్మరించారు. మండల పరిషత్ నిధులు ఐదు లక్షలు మంజూరు చేయగా ఆ నిధులతోనే నిర్మాణ పనులు, పై కప్పు పనులు చేపట్టారు. మిగతా నిర్మాణ పనులు చేపట్టాలని గ్రామస్తులు మంత్రి మల్లారెడ్డి దృష్టికి తీసుకురాగా ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందనగా హడావుడిగా 20 లక్షల నిధుల మంజూరు ఇస్తున్నామని ప్రోసిడింగ్ ఇచ్చిన అది వట్టి హామీగానే నిలిచిపోయింది. మంత్రి నిధులు మంజూరు చేసినట్లు గ్రామ బీఆర్ఎస్ నేతలు గొప్పలు చేప్పారు. మరోవైపు మంత్రి ఆదేశిస్తే నిధులు వస్తాయని సదరు కాంట్రాక్టర్ పనులు మొదలు పెట్టి కొంత డబ్బులు ఖర్చు చేసి నిధులు రావని తెలిసి పనులు చేపట్టకుండానే వెనుదిరిగారు.


నిర్మాణానికి నోచుకోక అసంపూర్తిగా నిలిచిపోయిన మినీ ఫంక్షన్ హాలు దృశ్యం

ఇటీవల అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడటంతో అర్థాంతరంగానే మినీ ఫంక్షన్ హాలు నిర్మాణ పనులు నిలిచిపోయాయి. దళిత వాడలో పేద ప్రజల కొరకు ఏర్పాటు చేయదలిచిన మినీ ఫంక్షన్ హాలు నిర్మాణ పనులు పూర్తి కాకపోవడంతో స్థానికులు పాలకుల పనితీరు పట్ల తీవ్ర ఆసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ప్రజాప్రతినిధులు ఆసంపూర్తిగా ఉన్న మినీ ఫంక్షన్ హాలు నిర్మాణ పనులు పూర్తి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# 'మూసీ'పై కొత్త బ్రిడ్జిల నిర్మాణంపై మొదలైన చర్చ

## గత ఎన్నికల్లో నాయకులు హామీ ఇచ్చినా మొదలుకాని పనులు... నిత్యం ట్రాఫిక్ రద్దీతో అనేకచోట్ల వాహనదారుల అగచాట్లు

అసెంబ్లీ ఎన్నికల వేళ మూసీ నదిపై కొత్త బ్రిడ్జిల నిర్మాణంపై మొదలైన చర్చ
గత ఎన్నికల్లో నాయకులు హామీ ఇచ్చినా మొదలుకాని పనులు
నిత్యం ట్రాఫిక్ రద్దీతో అనేకచోట్ల వాహనదారుల అగచాట్లు

హైదరాబాద్, నవంబర్ 19, ప్రభాతవార్త: రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల వేళ మూసీ నదిపై పలుచోట్ల కొత్తగా బ్రిడ్జిలను నిర్మించే అంశం మరోసారి చర్చకు రాసాగింది. గత ఎన్నికల సమయంలో అధికార పార్టీతో పాటు ప్రతిపక్ష నాయకులు ఈ అంశానికి ప్రాధాన్యత ఇవ్వగా ఎన్నికలు ముగిశాక దీని గురించి అందరు మరచిపోయారు. ఇ ప్పుడు మరోసారి ఎన్నికలు రావడంతో ఈ అంశంపై ఆయా ప్రాంతాల ప్రజలు నాయకులకు ఓవైపు గుర్తు చేస్తూనే మరోవైపు నిలదీయసాగారు. నాయకుల హామీ ఎలా వున్నా మూసీ నదిపై పలుచోట్ల కొత్త బ్రిడ్జిల నిర్మాణంపై సర్కారు కూడా ప్రకటన చేసినా పనులే ఇంతవరకు మొదలుకాలేదు. దీనివల్ల ఆయా ప్రాంతాల ప్రజలతో పా టు వాహనదారులు నిత్యం ట్రాఫిక్ సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్నారు.

హైదరాబాద్ మహా నగర ట్రాఫిక్ సంగతి అందరికి తెలిసిందే. జంట నగరాలు అంతకంతకూ విస్తరిస్తుండడం, ఎక్కడికక్కడ కొత్త కాలనీలు ఏర్పాటవుతుండడంతో అ ంతటా ట్రాఫిక్ సమస్యలు ఎక్కువవుతుండం విదితమే. ఈ క్రమంలోనే నగరంలోని అనేకచోట్ల కొత్త రహదారులు, అప్రోచ్ రోడ్ల ఏర్పాటు జరుగుతున్నా కీలకమైన మూసీ నదికి ఇరువైపులా ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారం దొరకడం లేదు. నగరం మధ్య నుంచి వెళుతున్న మూసీ నదిపై పలుచోట్ల చాలా కాలం నిర్మించిన బ్రిడ్జిలు ఇప్పటి అవసరాలను ఏ మాత్రం తీర్చలేక పోతున్నాయి. ఈ కారణంగా మూసి నదిపై అనేకచోట్ల రహదారులు విస్తీర్ణంగా వున్నా నది వద్దకు వచ్చేసరికి ఇరుకుగా వున్న బ్రిడ్జిల వద్ద వాహనదారులు వెళ్లడమే గగనమవుతోంది. ఇది ఏ ఒక్కచోట వున్న సమస్యకాదు, అనేకచోట్ల వున్నా దీనిని పరిష్కరించేందుకు సర్కారీ విభాగాలు ఇంత వరకు ఎ లాంటి ఆచరణాత్మక చర్యలు తీసుకోక పోవడం వాహనదారుల పాలిట శాపంగా మారింది. ఈ అంశం రాష్ట్రంలో ఎన్నికలు జరిగే ప్రతీసారి, బల్దియా ఎన్నికల వేళ ప్రజల్లో చర్చకు వస్తోంది. మూసీ నదిపై రద్దీగా వున్న ప్రాంతాలను పరిశీలిస్తే మొహదీపట్నం నుంచి రాజేంద్రనగర్ వైపు వెళ్లే మార్గంలో అత్తాపూర్ వద్ద మూసీ నదిపై వున్న బ్రిడ్జి 1980 దశకంలో ఇన్నర్ రింగు రోడ్డు ఏర్పాటు చేసిన సమయంలో నిర్మించారు. అప్పట్లో రెండు వైపులా వాహనాలు వెళ్లేందుకు నాలుగులేన్ల రోడ్డు వుండేలా బ్రిడ్జిని ఏర్పాటు చేశారు. ఇప్పుడు ఈ ప్రాంతంలో మూసీ నదికి ఇరువైపులా ఎనిమిది లేన్ల వరకు రహదారులు ఏర్పాటయ్యాయి. ఇదే సమయంలో అత్తాపూర్‌తో పాటు మొహదీపట్నం మార్గంలో లంగర్‌హౌజ్ ప్రాంతంలో పెద్ద ఎత్తున వ్యాపార కేంద్రాలు ఏర్పాటయ్యాయి. దీంతో ఈ ప్రాంతంలో నిత్యం వాహనాల రద్దీ విపరీతంగా వుంటోంది. ఉదయం ఎనిమిది గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు వాహనాల రద్దీ భారీగా వుంటోంది. ఇక బ్రిడ్జికి రెండు వైపులా కృష్ణా పైపు లైన్లు వున్నాయి. దీంతో బ్రిడ్జి విస్తరణ ఇదే ప్రాంతంలో సాధ్యం కాదు. అయితే దీనికి పక్కన విస్తరణ అయ్యే వీలుంది. ఉప్పల్, ఎల్‌బి నగర్‌లో సరిగ్గా ఇలాంటి పరిస్థితుల్లోనే పాత బ్రిడ్జికి ఇరువైపులా కొత్త బ్రిడ్జిలను ఏర్పాటు చేశారు. దీనివల్ల ఈ మార్గంలో ట్రాఫిక్ రద్దీ తకు ్కవయ్యింది. అయితే అత్తాపూర్-మొహదీపట్నం మార్గంలో మూసీ నదిపై ఉప్పల్, ఎల్‌బి నగర్ మార్గంలో నిర్మించినట్లు కొత్త బ్రిడ్జిలు నెలకొల్పితే ఇక్కడ ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం లభించే వీలుంది. దీనిపై గత ఎన్నికల వేళ ఈ ప్రా ంతం నుంచి పోటీచేసిన అన్ని పార్టీల నాయకులు ప్రజలకు హామీ ఇచ్చినా ఇది ఇప్పటి వరకు ఆచరణకు నోచుకోలేదు. దీని తరువాత పురానాపూల్, చాదర్‌ఘాట్, అఫ్జల్‌గం జ్‌ల వద్ద మూసీ నది పై వున్న బ్రిడ్జిల వద్ద కూడా కొత్త వాటిని నిర్మించే అంశంపైనా గత ఎన్నికల సమయంలో ఆ తరువాత జరిగిన బల్దియా ఎన్నికల వేళ ఆయా పార్టీల నాయకులు హామీలు గుప్పించారు. అయితే ఇది కూడా అమలుకు నోచుకోలేదు. ఈ ప్రాంతాలలో కొత్త బ్రిడ్జిలను నిర్మించాలని ట్రాఫిక్ పోలీసులు నివేదిక అందజే యడం, ఆ తరువాత సర్కారు కూడా ఒకే అనడం జరిగినా పనులు మాత్రం మొదలు కాలేదు. అత్తాపూర్, మొహదీపట్నంతో పోలిస్తే పురానాపూల్, అఫ్జల్‌గంజ్‌ల వద్ద ట్రాఫిక్ సమస్య మరింతగా వుంది. పాతబస్తీ నుంచి హైదరాబాద్‌లోని ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు వున్న ఈ బ్రిడ్జిలు ఇప్పుడున్న ట్రాఫిక్ రద్దీని తట్టుకోలేక పో తున్నాయి. పురానాపూల్ వద్ద నిజాం నవాబుల కాలంలో వందేళ్ల క్రితం నిర్మించిన బ్రిడ్జికి పక్కనే కొత్త బ్రిడ్జి ఏర్పాటైనా ఇది కూడా ఇక్కడి వాహనాల రద్దీని తట్టుకోలేక పోతోంది. ఇక దీని తరువాత సిటీ కాలేజి వద్ద ముస్లింగ్ జంగ్ ఫూల్ బ్రిడ్జి కూడా ఇదే విధంగా ట్రాఫిక్ రద్దీని ఎదుర్కొంటోంది. ఇక్కడ నిజాం కాలంలో వున్న బ్రిడ్జి సేవలను ఇంకా వాడుకుంటుండడం ఒక ఎత్తయితే రెండు దశాబ్దాల క్రితం నిర్మించిన కొత్త బ్రిడ్జిలలో ఒకటి నిర్మాణ లోపం వల్ల కూలిపోయే దశలో వుండడంతో దీనిని వాడడం లేదు. ఇక ఇదే మార్గంలో మదీనా వద్ద వున్న మరో రెండు బ్రిడ్జిలు కూడా వాహనాల రద్దీని తట్టుకోలేక పోతున్నాయి. ఈ ప్రాంతంలో మరో వంతెనను ఏర్పా టు చేయాలని ప్రజలు చాలాకాలంగా కోరుతున్నారు. దీంతో పాటు సిటీ కాలేజి నుంచి మదీనా వరకు మూసీ నదిలో పిల్లర్లు ఏర్పాటు చేసి ఈ మార్గంలో హైకోర్టు వె నుక భాగంలో ఇరుకుగా వున్న రహదారిని కూడా విస్తరించాలని స్థానికులు కోరుతున్నారు. మదీనా తరువాత వున్న చాదర్‌ఘాట్ వద్ద గల బ్రిడ్జి పాతబడి పోయింది. ఈ మార్గంలో కాజ్‌వేను నిర్మించినా ఇది కూడా వాహనాల రద్దీని తట్టుకోలేక పోతోంది.

ఈ మార్గంలో మరో రెండు బ్రిడ్జిల నిర్మాణానికి సర్కారు అంగీకరించినా పను లు మొదలు కాలేదు. దీని తరువాత మూసారాంబాగ్ వద్ద మూసీ నదిపై వున్న కాజ్ వే మూసీకి చిన్నపాటి వరద వచ్చినా మునిగిపోతోంది. దీంతో ఈ మార్గంలో వెళ్లాల్సి న వారు గోల్‌నాక వద్ద వున్న బ్రిడ్జి మీదుగా సుదూర దూరం నుంచి వెళ్లాల్సి వుంటుంది. ఈ ప్రాంతంలో కొత్త బ్రిడ్జి ఏర్పాటుకు ముహూర్తం కూడా కుదిరినా దీ నికి సంబంధించిన పనులు ఎప్పుడు పూర్తవుతాయో తెలియకుండా వుంది. మామూలుగా అయితే మూసీ నదిపై కొత్త బ్రిడ్జిల అంశం సాధారణమే అయినా ఎన్నికల వే ళ ఆయా ప్రాంతాల ప్రజలు దీనిపై నాయకులకు గుర్తు చేయడం, నిలదీయడం చేస్తుండడంతో మరోసారి ఇది వార్తల్లో నిలిచింది.


వీరప్ప చెరువులో చేపపిల్లలు వదులుతున్న గంగపుత్ర సంఘం సభ్యులు

### చెరువులో చేపపిల్లలను వదిలిన గంగపుత్రులు

**శివ్వంపేట, నవంబర్18 ప్రభాతవార్త:** జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేసిన లక్షా తొమ్మిది వేల చేప పిల్లలను ఫిషరీస్ ఫీల్డ్ ఆఫీసర్ మహమ్మద్ సలీంతో కలిసి మండల పరిధిలోని బిజిలీపూర్ వీరప్ప చెరువు, లచ్చిరెడ్డిగూడెం ఎర్రకుంటలో గంగపుత్ర సంఘం సభ్యులు, నాయకులు వదలడం జరిగింది. ఈ సందర్భంగా ఫీల్డ్ ఆఫీసర్ మహమ్మద్ సలీం, ఉప సర్పంచి కాముని శ్రీనివాస్ మాట్లాడుతూ మత్స్యకారులను అన్ని విధాలా ఆదుకోవాలనే ఉద్దేశంతో మోటారు సైకిళ్లు, ఆటోలు, మినీ వ్యాన్‌లను ప్రభుత్వం అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం కార్యదర్శి పూస శంకర్, మాజీ అధ్యక్షులు కుంట లక్ష్మణ్, కాముని అనిల్, సంఘం పెద్దబోయికుంట అంజయ్య, సభ్యులు రాములు, కిషన్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

### పుస్తెలు, మెట్టెలు అందజేత


పుస్తెలు, మెట్టెలు బహుకరిస్తున్న చైర్మన్ వెంకట్రామిరెడ్డి

**శివ్వంపేట, నవంబర్ 18 ప్రభాతవార్త:** మండలంలోని కొంతాన్‌పల్లి గ్రామానికి చెందిన కల్ల సత్యమ్మ కూతురు సరస్వతి వివాహానికి శివ్వంపేట మండల పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకట్రామిరెడ్డి తన స్వంత డబ్బులతో చేయించిన పుస్తె మెట్టెలను అందించి పేదింటి పెళ్లిని ఆదుకోవడం జరి గింది. వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ అడిగిన వారికి కాదనకుండా పేదింటి ఆడపిల్లల పెళ్లిళ్లకు తన వంతు సహకారం అందించడం తన ముఖ్య ఉద్దేశమన్నారు. గతంలోనూ ఎంతో మంది ఆడపిల్లల పెళ్లిళ్లకు పుస్తె మెట్టెలు అందించామని, మునుముందు కూడా అనేక మందికి అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ నాయిని వేణుగోపాల్‌రెడ్డి, సిద్ధి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### రైతుల అభివృద్ధికి కృషిచేసిన పార్టీకే ఓటు

**రైతు రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పాకాల శ్రీహరిరావు**


మాట్లాడుతున్న పాకాల శ్రీహరిరావు తదితరులు

**నర్సాపూర్, నవంబర్ 19, ప్రభాతవార్త:** కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో ఉన్న బిఆర్‌ఎస్ ప్రభుత్వం రైతుల వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ రైతులకు చేసిందేమిలేదని, బిఆర్‌ఎస్, బిజెపిలు రైతు ద్రోహ పార్టీలను రైతు రక్షణ సమితీ రాష్ట్ర అధ్యక్షులు పాకాల శ్రీహరిరావు విమ ర్శించారు. ఆదివారం నర్సాపూర్‌లో స్థానిక విలేకరుల సమావేశంను నిర్వ హించారు. సమావేశంలో పాల్గొన్న శ్రీహరిరావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతులను ఏనాడు పట్టించుకోలేదన్నారు.వరి ధాన్యంకు సరియైన మద్దతు ధరలు ఇవ్వలేదన్నారు. అదేవిదంగా రాష్ట్ర బిఆర్‌ఎస్ ప్రభుత్వం రైతు రుణమాఫి ఏకకాలంలో చేయకపోగా నాలుగు విడతలుగా మాఫి చేయగా రుణమాఫిలు మాపి కాకాపోగా అప్పులు రెండింతలు పెరిగి రైతులకు అప్పుల కుప్పలు మిగిలాయని వాపో యారు.దీంతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ రెండు ప్రభుత్వాలు రైతులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తు రైతు ద్రోహులుగా మిగిలిపోయారని ఆయన విమర్శించారు. ఈ ఎన్నికల్లో రైతుల అభివృద్ధి కి కృషి చేసే పార్టీలకు తమ సంపూర్ణమద్దతు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో రైతు రక్షణ సమితీ సభ్యులు మాచునూరి శ్రీశైలంయాదవ్, అయ్యవారి నర్సింలు,భీమ్‌రావు,దేవులా నాయక్ రైతులు పాల్గొన్నారు.

### నేటి కాంగ్రెస్ విజయ భేరి సభను విజయవంతం చేయాలి


కాంగ్రెస్ విజయభేరిసభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న రాజిరెడ్డి తదితరులు

**నర్సాపూర్, నవంబర్ 19, ప్రభాతవార్త:** నేడు నర్సాపూర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో నిర్వహిస్తున్న విజయభేరి సభను విజయవం తం చేయాలని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి అన్నారు. ఆది వారం నర్సాపూర్ వెల్దుర్తి రోడ్డులో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ విజయభేరి యాత్ర సభ ఏర్పాట్లను సీనియర్ నాయకురాలు చిలుముల సుహాసినిరెడ్డి, శేషసాయిరెడ్డి, ఆంజనేయులుగౌడ్, సోమన్నగారి రవిందర్‌రెడ్డితో కలిసి ఆయన సందిర్శించి పరిశీలించారు.ఈ సందర్బంగా ఆవుల రాజిరెడ్డి మాట్లా డుతూ సభకు విచ్చేస్తున్న ప్రజలకు ఎలాంటి ఇబ్బందుల కలగకుండా అన్ని ఏర్పాట్లను చూడాలని నాయకులకు సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్‌గుప్త, గుర్రాల మల్లేషం, అశోక్, నరేందర్‌రెడ్డి, రాధా కృష్ణాగౌడ్, ఉదయ్‌కుమార్, మణిదీప్, రామాగౌడ్, శ్రీపతి పాల్గొన్నారు.

### నేడు చక్కెర కార్మాగారం ఎదుట రైతుల ధర్నా

**జహీరాబాద్, నవంబర్ 19 ప్రభాతవార్త:** జహీరాబాద్ ప్రాంతంలోని చెరుకును ఇతర చక్కెర కర్మాగారాలకు తరలించకుండా జారీచేసిన జీవోకు వ్యతిరేకంగా సోమవారం జహీరాబాద్ సమీపంలోని చక్కెర ఫ్యాక్టరీ ముందు ఉదయం పది గంటలకు చెరకు రైతులతో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రముఖ సామాజిక ఉద్యమకారులు ఢిల్లీ వసంత్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జహీరాబాద్ ప్రాంతంలోని చెరకు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నా కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని ఆయన కోరారు.

### ఎస్‌టియు జిల్లా అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శులు ఏకగ్రీవం ఎన్నిక

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబరు 19, ప్రభాతవార్త** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా ఎస్‌టియు శాఖ అధ్యక్షులుగా బి.వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా ఎస్.శివాజీలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.వీరితోపాటు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులను, జిల్లా కార్యవర్గసభ్యులను ఎస్‌టియు ఉపాధ్యాయులు ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఆదివారం రాష్ట్ర కార్యాలయంలో జిల్లా కమిటీ నూతన కార్యవర్గం ఎన్నిక జరిగినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ఇవ్వాల్సిన 3డిఎలను,పిఆర్‌సి బకాయిలను విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.

# ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే సి-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలి



**వంద నిమిషాల్లోనే ఫిర్యాదులపై చర్యలు : మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ గౌతమ్**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబరు 19, ప్రభాతవార్త**

ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే సి-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదులు చేయాలని, వంద నిమిషాల్లోనే ఆ ఫిర్యాదులపై తక్షణం చర్యలు తీసుకోవటం జరుగు తుందని మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ జిల్లాలో శాసనసభ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించినట్లైతే ప్రజలు ఎన్నికల కమి షన్ ప్రత్యేకంగ రూపొందించిన సి-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదులు చేయాలన్నారు. సి-విజిల్ యాప్ ద్వారా వచ్చె ఫిర్యాదులో ఫిర్యాదుదారు ఫోన్ నెంబరు వివరాలు లేకుండ ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఎన్నికల సమయంలో డబ్బులు, బహుమతులు, మద్యం పంపిణీ అనుమతి లేకుండ ప్రైవేట్ ఆస్తులపై ఫోస్టర్లు, ప్రచారం ఓటర్లకు బెదిరింపులు,రాత్రి పదిగంటల తరువాత ప్రచారం తదితర వాటిపై సి.విజిల్‌యాప్ ద్వారా ఫిర్యాదులు చేయాలన్నారు. యువత ఓటు తప్పనిసరి వేయాలని, ఓటు వేసి సామాజిక బాధ్యతను ఎప్పటికి మరువకూడదన్నార. సి.విజిల్ యాప్ ద్వారా వచ్చె ఫిర్యాదులకు వంద నిమిషాల్లోనే చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. ఎన్నికలలో విద్వేష ప్రసంగాలు, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన, అక్రమ డబ్బు,మద్యం పంపిణీ ఇతర ఉల్లంఘనలపై సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదుల చేయవచ్చన్నారు. ఫిర్యాదుదారుని ఫోన్ నెంబరు గోప్యంగ ఉంటా యని కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఓటర్లను ప్రలోభాలకు చేసి డబ్బులు, మద్యం పంపిణీలు చేసినా లైవ్ ఫోటోలు, వీడియోలు సి విజిల్ యాప్ ద్వారా పంపాలన్నారు. లైవ్ పోటోలు, వీడియోలు తీసేటపుడు అప్లోడ్ చేసే సమయంలో జిపిఎస్ ఆన్‌లైన్‌లో ఉంచాలని, జియోగ్రాఫిక్ ఇన్‌ఫర్‌మేషన్ ద్వారా అటోమిటిక్‌గ లోకేషన్ నమోదు అవుతుందన్నారు. సభలు, సమావేశాలు విద్వేశపూరిత ప్రసంగాలు చేసినా, అనుమతులు లేకుం డ ర్యాలీలు నిర్వహించినా ఇతర ఉల్లంఘనలపై లైవ్‌ఫోటోలు వీడియోలు పంపాలన్నారు. జిల్లాలోని యువత సి.విజిల్ యాప్‌ను ఉపయోగించి ఎన్నికల్లో జరిగే అక్రమాలను,ఉల్లంఘనలను తమ దృష్టికి తీసుకరావాలని కలెక్టర్ గౌతమ్ సూచించారు. 24గంటలు కలెక్టరేట్ కార్యాలయంలోని జిల్లా ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రం నుంచి సి విజిల్ యాప్ ఫిర్యాదులపై పర్యవేక్షణ చేయటం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగ ఇప్పటి వరకు సి-విజిల్ యాప్ ద్వారా 243కేసులు నమోదు కాగ వాటిని ఎప్పటికపుడు సంబంధిత అధికారులు పరిష్కరించటం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు.

**జిల్లాలో 50.96కోట్లకు పైగా..నగదు స్వాధీనం..జిల్లా కలెక్టర్**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబరు 19, ప్రభాతవార్త**

జిల్లా వ్యాప్తంగ 50.96కోట్ల రూపాయల నగదు స్వాధీనం చేసుకోవటం జరిగిందని, జిల్లా గ్రీవెన్స్ కమిటీ ద్వారా రూ.40కోట్లకు పైగా నగదు తిరిగి అప్పగించటం జరిగిందని మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ జిల్లాలో రాష్ట్ర శాసనసభ ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగ అనేక చోట్ల ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి విస్తృతంగ తనిఖీలు నిర్వహించటం జరుగుతుందన్నారు. దీనిలో ఇప్పటి వరకు 50కోట్ల 96లక్షల 86వేల 905 రూపాయలు నగదును స్వాధీనం చేసుకుని అదే విధంగ ఆబ్కారీ శాఖ ఆధ్వర్యంలో 1,90,407లీటర్ల మద్యం స్వాధీనం చేసుకుని 979కేసులు నమోదు చేసి 426మందిని అరెస్ట్ చేయ టం జరిగిందన్నారు. తనిఖీల్లో స్వాధీనం చేసుకున్న రూ.40,14,75,823 రూపాయలు నగదు తిరిగి అప్పగించామన్నారు. గ్రీవెన్స్ కమిటీ దృవపత్రా లు పరిశీలించి వాటిని తిరిగి అప్పగించటం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగ ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నాటి నుంచి అధికారులు, పోలీసులు వాహనాలు, తదితర తనిఖీలు చేపట్టటం, ప్రత్యేకంగ నిఘా ఏర్పాటు చేసి నట్లు వివరించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అనుసరించి రూ.50వేల కంటే ఎక్కువగ నగదు తీసుకవెళ్లరాదని, ఒక వేళ తీసుకవెళ్లినా వాటికి సంబంధించి దృవపత్రాలు ఉండాలని, లేకుంటే ఆ నగదును సీజ్ చేయటం జరుగుతుందన్నారు. పట్టుకున్న నగదును అన్ని రకాల రశీదులు, తగిన సాక్ష్యాధారాలతో తిరిగి తీసుకునేందుకు జిల్లా కలెక్టరే ట్ కార్యాలయంలో జిల్లా గ్రీవెన్స్ కమిటీ ఎఫ్-12లో గ్రీవెన్స్ కమిటీలో సంప్రదించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ స్పష్టం చేశారు.

### లాల్‌గడి మలక్‌పేట్‌లో జరిగిన బోనాల పండుగ

**శామీర్‌పేట, నవంబరు 19, ప్రభాతవార్త** లాల్‌గడిమలక్‌పేట్‌లో ఆదివారం బోనాల పండుగను ఆ గ్రామ ప్రజలు ఘనంగ జరుపుకున్నారు. శామీర్‌పేట మండలంలోని లాల్‌గడిమలక్‌పేట్ దళితవాడ ప్రజలు శ్రీమాతమ్మ, శ్రీపోచమ్మ అమ్మ వార్లకు బోనాలు చేసి సమర్పించి మొక్కులు తీర్చుకు న్నారు. గ్రామంలోని ఎస్సీ కాలనీ, ఆ బస్తీ ప్రజలు బోనాల పండుగను ఘనంగ జరుపుకుని అమ్మవార్లకు మొక్కులు తీర్చు కున్నారు. సోమవారం శ్రీఎల్లమ్మ పండుగ సందర్భంగ బోనాలు చేసి అమ్మవారికి సమర్పించనున్నట్లు ఆ కాలనీ వాసులు పేర్కొన్నారు. లాల్‌గడిమలక్‌పేట్ గ్రామ దళితవాడల ప్రజలు బోనాల పండుగను రెండు రోజులు పాటు నిర్వహించటం జరుగు తుంది. బోనాల పండుగ సందర్భంగ ఆలయాలను ముస్తాబు చేశారు.



# నగరంలో ప్రపంచకప్ క్రికెట్ ఫైనల్ మ్యాచ్ ఫీవర్..!

## పెళ్లిళ్లు, పార్టీల మీటింగ్‌ల వద్ద భారీ టివి స్క్రీన్‌లు.. టివిల ఎదుట పార్టీల నేతలు..నిర్మానుషంగా మారిన రోడ్లు

ఉప్పల్, నవంబరు 18 ప్రభాతవార్త : ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్ ఫీవర్ నగరాన్ని తాకింది. నగరంలో ఎక్కడ చూసిన క్రికెట్ మ్యాచ్ సందడి కనిపించింది. పెళ్లిలు,రాజకీయ పార్టీల నేతలల మీటింగ్‌ల వద్ద ప్రత్యేకంగా భారీ టివి స్క్రీన్‌లు ఏర్పాటు చేశారు. కొందరు ప్రైవేటు సంస్థల నిర్వహకులు భారీ టివి స్క్రీన్‌లు ఏర్పాటు చేసి మద్యం, భోజనాలు ఏర్పాటు చేసి ప్రేక్షకుల కోసం తగు ఏర్పాట్లు చేశారు. భారత్ జట్టు ఫైనల్ మ్యాచ్‌కు చేరడంతో ఉదయం నుంచే మ్యాచ్ వీక్షించేందుకు తగు ఏర్పాట్లు చేసుకున్నారు. ఆదివారం పెళ్లిలు అధిక సంఖ్యలో ఉండడంతో పలు చోట్ల కల్యాణ మండపాల వద్ద ప్రత్యేకంగా భారీ స్కీన్‌లు ఏర్పాటు చేయడం గమన్వారం. మధ్యాహ్నం రెండు గంటలకు మ్యాచ్ ప్రారంభం కాగా, అప్పటికే పలు చోట్ల రాజకీయ పార్టీల నేతలు ప్రచారాలు నిలిపివేసి టివిల ముందు ప్రత్యక్షమయ్యారు. కొందరు నేతలు ఇళ్లకే పరిమితం అయి టివిలకు అత్తుకునిపోయారు. భారత్ జట్టు విజయం సాధిస్తుందని కొందరు నేతలు ముందుగానే కార్యకర్తలకు టీషర్టులు అందజేశారు. వీటిని ధరించి రోడ్లపై ప్రచారం సాగించారు. భారత్ జట్టు విజయం సాధించాలని కొందరు పార్టీల నేతలు ఆలయాల్లో పూజలు నిర్వహించారు. మొదట బ్యాటింగ్ చేసిన భారత్ జట్టు 240 పరుగులు చేసి ఆస్ట్రేలియాకు 241 టార్గెట్ విధించింది. భారత జట్టు ఆటగాళ్ల బ్యాటింగ్‌లో తడబడడంతో తక్కువ స్కోర్‌కే పరిమితం అయ్యారు.

**పెళ్లిలు, పార్టీ మీటింగ్ వద్ద టివి స్క్రీన్‌లు :**

నగరంలోని పలు ప్రాంతాల్లో పెళ్లిలు, రాజకీయ పార్టీల నేతల సమావేశాల వద్ద ఆదివారం భారీ టివి స్క్రీన్‌లు ఏర్పాటు చేశారు.



ఆదివారం పెళ్లిలు అధికం సంఖ్యలో ఉండడంతో పంక్షన్‌హాల్స్ వద్ద మ్యాచ్ వీక్షించేందుకు టివిలు ఏర్పాటు చేశారు. ఒక వైపు పెళ్లి బాజాలు మోగుతుండగా, మరో వైపు మ్యాచ్‌ను ఆస్వాదించారు. రాజకీయ పార్టీల నేతలు ఉదయం ప్రచారం నిర్వహించినా సాయంత్రం మ్యాచ్ చూసేందుకు ఆసక్తి చూపారు. చాలా చోట్ల ఆదివారం రాజకీయ పార్టీల సమావేశాలు వాయిదా వేసుకోవడం గమన్వారం.

**నిర్మానుషంగా నగరంలో రోడ్లు :**

నగరంలో క్రికెట్ మ్యాచ్ సందర్భంగా చాలా మంది ఇళ్లకే పరిమితం కావడంతో పలు చోట్ల నిర్మానుషంగా కనిపించాయి. ఆదివారం సెలవు దినం కావడంతో ఉద్యోగులు ఇళ్లకే పరిమతం కాగా, పెళ్లిలు, ఇతర అత్యవసర పనులు ఉన్న వారే రోడ్లపై కనిపించారు. నగరంలోని చాలా చోట్ల రోడ్లపై తక్కువ సంఖ్యలో జన సంచారం కనిపించింది. మ్యాచ్ సందర్భంగా జనం టివిలకే పరిమితం కావడంతో రోడ్లపై రద్దీ తక్కువగా ఉందని ట్రాఫిక్ పోలీసులు పేర్కొన్నారు.

### విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి


చనిపోయిన ఎద్దు

**నారాయణఖేడ్, నవంబర్ 19 ప్రభాతవార్త:** విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో విద్యుత్ షాక్‌కు గురైన సంఘటన నారాయణఖేడ్ మండల పరిధిలోని మాద్వార్ తండాలో జరిగింది. మాద్వార్ తండాకు చెందిన దేవసోత్ బిల్యా నాయక్‌కు చెందిన ఎద్దు రోజు మాదిరిగానే శివారులోని మేత మేయడానికి వెళ్లింది. ఆదివారం మధ్యాహ్నం మేత మేయడానికి వెళుతున్న సమయంలో ట్రాన్స్ ఫార్మన్ వైరు తెగిపోవడంతో ఎద్దు అక్కడికక్కడే మృతి చెందిందని గ్రామ స్థులు తెలిపారు. ఎద్దు విలువ సుమారు రూ.70 వేలు ఉంటుందన్నారు. ప్రభుత్వం ఆదుకుని తమకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని బిల్యానాయక్ తదితరులు కోరుతున్నారు.

# నువ్వా నేనా..ప్రచార హోరు

**ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పార్టీలు**
**గెలుపుకోసం తీవ్రంగా శ్రమిస్తున్న అభ్యర్థులు**
**మారుతున్న రాజకీయ సమీకరణాలు**
**వ్యూహాలకు పదును పెడుతున్న ప్రధాన పార్టీలు**

**హైదరాబాద్ నవంబరు 19 ప్రభాతవార్త**

ప్రధాన పార్టీల అభ్యర్థులు ఓట్ల వేటలో నిమగ్నమయ్యారు. ప్రచారం ఊపందుకోవడంతో గెలుపు గుర్రమెక్కేందుకు రాజకీయ క్రీడకు తెరలేపారు. అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండటంతో అభ్యర్థులు ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు.ఎన్నికలను అన్నిపార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. మెజార్టీ ఎమ్మెల్యే స్థానాలను కైవసం చేసుకోవడమే లక్ష్యంగా పార్టీలు ముమ్మరంగా ప్రయత్నిస్తున్నాయి. బిఆర్‌ఎస్, కాంగ్రెస్, బిజెపిలు పోటాపోటీగా ఎన్నికల ప్రచారం చేస్తున్నాయి. ఎన్నికలు తేదీలు దగ్గర పడుతుండటంతో నగరంలో పలు పార్టీలకు చెందిన అసెంబ్లీ అభ్యర్థులు తమ నియోజకవర్గంలోని నాయకులను కలుపుకుని ప్రచారం చేస్తున్నారు. ప్రధాన పార్టీలతో పాటు పాతబస్తీలో ఎంఐఎం అభ్యర్థులు ప్రచారం హోరెత్తిస్తున్నారు. అన్ని పార్టీలు ప్రచారరథాలను ఏర్పాటు చేసుకొని కాలనీల్లో ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నాయి. ఏ బస్తీలో చూసినా, పలు పార్టీలకు చెందిన కరపత్రాలు, వాల్‌పోస్టర్లతో నిండిపోయాయి. ఏ పరిస్థితిల్లోనైనా విజయం సాధించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇంటింటి ప్రచారంతో పాటు, కుల సంఘాలతో మహిళ, కాలనీ, సంక్షేమ సంఘాల అభ్యర్థులు సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రజలకు హామీల మీద హామీలను కురిపిస్తున్నారు. దీంతో పలు పార్టీల మధ్య ప్రచారం హోరాహోరీగా కొనసాగుతోంది. పోలింగ్ సమీపిస్తుండటంతో అభ్యర్థుల్లో పోరు రసవత్తరంగా మారుతోంది. దీంతో బస్తీల్లో ప్రచార హోరు రణరంగాన్ని తలపిస్తోంది. ఈ ఎన్నికల్లో గెలుపు కోసం అభ్యర్థులు తీవ్రంగా శ్రమిస్తున్నారు.

**వ్యూహాలు..ప్రతివ్యూహాలు..**

ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా వ్యూహ ప్రతి వ్యూహాలకు పదును పెడుతున్నారు. ప్రచారానికి మిగిలిన సమయాన్ని వృథా చేయకుండా ప్రజల్లోకి వెళ్తున్నారు. అలాగే గెలుపోటములను ప్రభావితం చేయగలిగిన నాయకులు, కార్యకర్తలతో టచ్‌లో ఉంటూ దిశానిర్దేశం చేస్తున్నారు. ఇతర పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులుల బలాబలాలపై ఆరా తీస్తూ పోల్ మేనేజ్‌మెంట్‌పై జోరుగా మంతనాలు సాగిస్తున్నారు. అభ్యర్థులు ప్రధానంగా ఎన్నికల మంత్రాంగంపై దృష్టిసారించారు. పోలింగ్ తేదీ సమీపిస్తున్న కొద్ది ఏ పోలింగ్ స్టేషన్‌లో ఎన్ని ఓట్లు ఉంటాయి. అక్కడ ఏజెంట్లుగా ఎవరిని నియమించాలనే అంశంపై ఆరా తీస్తున్నారు. ఎప్పటికప్పుడు ప్రధాన అనుచరులతో క్షేత్రస్థాయిలో పరస్థితులను బేరీజు వేస్తూ అందుకు అనుగుణంగా నిర్ణయాలను తీసుకుంటున్నారు. ఓటర్లను ప్రభావితం చేయగలిగే నాయకులకే బాధ్యతలు అప్పగిస్తూ రోజూ పరిస్థితిపై ఆరా తీస్తున్నారు. తాము గెలిస్తే చేసే పనులను ఆయా నాయకులకు వివరించి ఓటర్లకు చేరవేసేలా దిశానిర్దేశం చేస్తున్నారు.

**బలం..బలహీనతలపై ఆరా..**

ప్రజల్లో విస్తృతంగా పర్యటిస్తున్న అభ్యర్థులు తమ గెలుపునకు కలిసొచ్చే ఏ అంశాన్నీ విడిచిపెట్టకుండా సమీక్షిస్తున్నారు. ప్రచారానికి తొమ్మిది రోజుల సమయమే ఉండడంతో అనుచరులతో నిత్యం వ్యూహ, ప్రతివ్యూహాలపై చర్చిస్తున్నారు. ఏ బస్తీ, ఏ కాలనీ, ఏ మున్సిపల్ డివిజన్‌లో ఎక్కువ ఓట్లు వస్తాయి. ఎక్కడ తక్కువగా పోల్ అవుతాయనే లెక్కలు వేసుకుంటున్నారు. బలం తక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఓట్లను కొల్లగొట్టేందుకు ఏ నాయకుడిని తమ వైపు తిప్పుకోవాలి, అక్కడ ప్రచారం ఎలా చేయాలనే అంశంపై చర్చిస్తూ ప్రత్యర్థి పార్టీ అభ్యర్థి బలం, బలహీనతలపై కూడా దృష్టి సారి స్తున్నారు. దాదాపు అన్ని నియోజవర్గాల్లో బిఆర్‌ఎస్, కాంగ్రెస్, బిజెపి మధ్యే పోటీ ఉన్నట్లు తెలుస్తుండగా, పాతబస్తీలో మాత్రం ఎంఐఎం -కాంగ్రెస్-బిజెపి మధ్యే పోటీ కనిపిస్తోంది. దీంతో అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా హోరాహోరీగా పోరాడుతున్నారు.

### శామీర్‌పేట పెద్ద చెరువులో జరిగిన ఛత్ పూజలు

**శామీర్‌పేట, నవంబరు 19, ప్రభాతవార్త** శామీర్‌పేట పెద్ద చెరువులో ఉత్తర భారతీయులు పలువురు భారీ సంఖ్యలో కుటుంబ సభ్యులతో విచ్చేసి ఛత్ పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఆదివారం సాయంత్రం శామీర్‌పేట పెద్ద చెరువుకు వారు చేరుకుని సూర్యాఅస్తమ సమయంలో చెరువులో వారు ప్రత్యేక పూజలు చేశారు. చెరువు నీటి ప్రాంగణం అంత కూడ ఛత్ పూజల సందర్భంగ భక్తులతో కిటకిటలాడింది. చెరుకు చెట్లతో, అరటి ఆకులతో అలంకరణలు చేసి చెరువు నీటిలో గంగా మాతకు వారు ప్రత్యేక పూజలు చేశారు. అదే విధంగ సోమవారం ఉదయం తెల్లవారు జామున కూడ వారు శామీర్‌పేట పెద్ద చెరువులో సూర్యోదయ సమయంలో చెరువులో నీటిలో పూజలు చేయనున్నారు. ప్రతి ఏటా దీపావళి పండుగ తరువాత వారు ఛత్ పూజలు నిర్వహించుకుని శామీర్‌పేట పెద్ద చెరువుకు విచ్చేసి ఛత్ పూజలు చేయటం ఆనవాయితీగ వస్తుంది. దీనిలో భాగంగ శామీర్‌పేట పెద్ద చెరువుకు ఆదివారం సాయంత్రం వారు విచ్చేయటం జరిగింది. సోమవారం ఉదయం విచ్చేసి ఛత్ పూజలు నిర్వహించటం జరుగుతుందన్నారు.